★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM | సంపుటి : 7 | సంచిక : 7 | ఎడిటర్ : వై.కనకరాజు | 2012 డిసెంబర్ 1-15 | పేజీలు : 12 | ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

ఆలోచనా శక్తే భవిష్యత్తుకు చుక్కాని.
- మహా న్యూస్



'శ్రమ' మనలోనున్న పనికిరానివన్నీ తీసేస్తుంది.
- బిషప్.ఎం.ఎ.పాల్
విశాఖపట్నం.

'కళ' అంటే బ్రతుకునిచ్చేదే అనుకోకు. బ్రతుకు నేర్పేది కూడా.
- కోట శ్రీనివాసరావు
(కృష్ణం వందే జగద్గురుం చిత్రంలో)






దేవుడే సర్వలోకాలకు నాధుడని బైబిలు ఘంటా పథంగా చెబుతుంది. ఆధ్యాత్మికులకు ఈ విషయం ఆక్షేపణీయం గాదు. లోకాలెన్నని ఎవర్నైనా ప్రశ్నిస్తే... ఆ మాత్రం ఈ మాత్రం తెలిసినవారు, విన్నవారు మాత్రమేగాక రకరకాల పుస్తకాలను, గ్రంథాలను చదివిన వారు వాటిని బట్టి లోకాలు అన్ని, ఇన్ని అని రకరకాల అంకెలు చెబుతుంటారు. ఎవరెలా అనుకున్నా... బైబిలును కలిగి చదివి గ్రహించినవారు కచ్చితంగా పరలోకము, భూలోకమును గూర్చి సంపూర్ణంగా చెప్పగలరన్నది మన నమ్మకం. క్రైస్తవులమైన మనం బైబిలును అంతగా విశ్వ సిస్తాం. భూమి ఓ గ్రహం, దాన్ని బైబిలు భూలోక మంటుంది. అలాగే విశ్వంలో లెక్కింపజాలని నక్షత్ర గ్రహ సముదాయాలున్నాయి. ఆ లెక్కన వాటిని ఒక్కోటి ఒక్కో లోకంగాను లెక్కించొచ్చు. సర్వలోకాలకు నాధుడు దేవుడే. ఆయన అదుపాజ్ఞలలోనే సర్వ లోకాలు చలిస్తున్నాయి. ఏదీ ఆయన ఆజ్ఞను మీరుట లేదు. ఇది ఆలోచించువారికి సంభ్రమాశ్చర్యం. కానీ ఆయనకు స్వరూపాలమై.. ఆయన కుమారులు కుమార్తెలుగా ఈ లోకాన ఉన్న మనుష్యుల్లో ఎందరు ఆయన మాటలను వింటున్నారు? 2లో

NORTH EAST WEST SOUTH

## చెక్కుపై సంతకం చెల్లకున్నా క్రిమినల్ చర్యలు : సుప్రీం కోర్టు



ఎవరైనా తాము జారీ చేసిన చెక్కుపై పెట్టిన సంతకానికీ...అంతకుముందు బ్యాంకు ఖాతా తెరిచే సమయంలో ఇచ్చిన నమూనా సంతకానికి మధ్య తేడా ఉండి చెక్కు బౌన్స్ అయితే...సదరు వ్యక్తి క్రిమినల్ చర్యలను ఎదుర్కోవలసివస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్.టీఎస్.ఠాకూర్, జ్ఞాన్‌సుధామిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ విషయాన్ని పేర్కొంది. ఖాతాలో తగినంత మొత్తంలేని సందర్భాల్లో వెనక్కి తిరిగి వచ్చిన కేసుల్లో మాత్రమే క్రిమినల్ ప్రొసీడింగ్‌లను చేపట్టవచ్చని పేర్కొంటూ గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. ఖాతాలో తగినంత మొత్తం లేక చెక్కు బౌన్స్ అయిన కేసుల్లో ఖాతాదారుకు ముందుగా నోటీసు ఇచ్చి... సదరు మొత్తాన్ని చెల్లించే అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొంది. అయితే, ఈ అవకాశాన్ని ఇచ్చినప్పటికీ.. సకాలంలో స్పందించని కేసుల్లో మాత్రం తగిన చర్యలు చేపట్టవచ్చుంది.

## విశాఖలో 'స్వామిజీ పై జరుగుతున్న తతంగం వెనుక క్రైస్తవ సంస్థలున్నాయా? పరిపూర్ణానంద చెబుతున్న మాటల్లో నిజానిజాలేంటి?




పూర్ణానంద, విశాఖ



పరిపూర్ణానంద,కాకినాడ

విశాఖలోనున్న స్వామి పూర్ణానంద ఆరిలోవ పరిసర ప్రాంతాల్లోనున్న బీదలైన ముసలివాళ్లకు ప్రతిరోజు ప్రొద్దున్నే క్యారేజీలతో ఉచితంగా భోజనాలు పంపుట 'క్రైస్తవనాడు'కు తెలుసు. సంపూర్ణ వివరాలు వచ్చే సంచికల్లో...





చంద్రబాబు, షర్మిల పాదయాత్రలపై 'క్రైస్తవనాడు' విశ్లేషణ జనవరిలో...

**టూకీగా :** యూనివర్సిటిలే అక్రమాలకు నిలయాలుగా మారితే వాటినుండి వచ్చే వారు సమాజానికి మేలు చేయగలరా? అన్నది ఇప్పుడు ప్రజల్లో అనేక చర్చలకు దారితీస్తున్నాయి.

**లోకోక్తులు :** తన వృత్తిని పవిత్రంగా, గౌరవంగా భావించే వ్యక్తి ఒక క్షణం కూడా సోమరిగా ఉండలేడు. - గాంధీజీ.
ప్రపంచంలోని రెండే రెండు ఆయుధాలున్నాయి. ఒకటి కత్తి రెండవది కలం. - నెపోలియన్.

## 'నిరభ్యంతరం'గా క్రైస్తవ ఆస్తుల రిజిస్ట్రేషన్

### ఎన్‌వోసి నిబంధన ఉపసంహారణ

రాష్ట్రంలో క్రైస్తవ సంస్థలు, చర్చిలు, మిషనరీల స్థిరాస్తుల పరిరక్షణ కోసం తెచ్చిన నిరభ్యంతర ధ్రువపత్ర (ఎన్‌వోసీ) విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించింది. దీంతో క్రైస్తవ సంస్థల ఆస్తులను నిరభ్యంతరంగా మూడో వ్యక్తి పేరిట రిజిస్టర్ చేసేందుకు ద్వారాలు తెరిచినట్లైయిందని క్రైస్తవులు అభిప్రాయ పడుతున్నారు. క్రైస్తవుల ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ చట్టం మాదిరిగా రెండు బిల్లులను ప్రతిపాదించినప్పటికీ... మన పెద్దల విమర్శలతో వాటిని పక్కన పెట్టింది. ఇప్పుడు ఎన్‌వోసీల అవసరమూ లేకపోవటంతో ఆస్తులు విచ్చల విడిగా అన్యాక్రాంతం కావొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం క్రైస్తవ ఆస్తుల పరిరక్షణకు ఇక కేంద్ర చట్టం ఒక్కటే మిగిలి ఉంది. దీని అమలుపై రాష్ట్ర క్రైస్తవ ఆర్థికసంస్థ సానుకూల, వ్యతిరేక అభిప్రాయాల సేకరణను ఆరంభించినట్టు తెలిసింది. ఆస్తులు అక్రమ మార్గాల్లో చేతులు మారిపోతుండటంపై అనేక ఫిర్యాదులు వస్తుండటంతో ఈ అంశాన్ని కేంద్రం కూడా తీవ్రంగానే పరిగణిస్తోంది.




**టూకీగా :** ◆ 'నగదు బదిలీ' కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న 36 సంక్షేమ పథకాలకు. 'ఆధార్' ఆధారంగా!
◆ ఇకపై నగరాల్లో పట్టణాల్లో త్రాగునీరు కొనాల్సిందే! ప్రజా కొలాయిలు(నల్లాలు) తొలగించబడబోతున్నాయని తెలుస్తోంది.

**పాఠకులకు క్రీ.శ.2013 క్యాలండర్లు ఉచితం! - ఎడిటర్**

## విశాఖలో జైలుకెళ్లిన జర్నలిస్టు!

రామరాజు విశఖలో ఓ పేపరు నడుపుతుంటారు. ఈయనపై గతంలో అనేక ఆరోపణలున్నాయి. ఓసారి జైలుకెళ్లీ వచ్చారు. మళ్లీ ఆయన ప్రవర్తనపై కంప్లైంట్లు వెల్లువెత్తాయి. బెదిరించి డబ్బులడుగుతారన్న అభియోగాలున్నాయి. ప్రస్తుత విశాఖ పోలీసులు ఈయనపై మరింత లోతుగా ఎంక్వైరీ చేస్తున్నారని తెలిసింది.

| | |
|---|---|
| క్రిస్మస్ వచ్చేసింది! | 3 |
| ఆస్తులు కూర్చుటెందుకు?! | 4 |
| డా.జాన్‌వెస్లీ... దుమారం? | 5 |
| క్విట్ ఇండియా ఉద్యమంలో ఆంధ్ర క్రైస్తవుల పాత్ర : డా. గొల్ల ప్రకాశ్‌బాబు<br>నేడు తెలియని నీకు రేపు తెలుసా! : జయశాలి పి.డి. సుందర్రావు | 6 |
| న్యూస్ పేపరు.. ఈ. మెయిల్‌లో చదివేదేగాకూడదు! | 7 |
| ఇంటియొద్ద స్టార్ పెడితే తప్పా?!<br>రాజమండ్రిలో క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవం! | 8 |
| బొబ్బిలిలో సీ.బి.ఎమ్. ఉజ్జీవ సభలు | 9 |
| పరవస్తు'... చెత్త రాతలు! | 11 |
| విశాఖలో సియంజెఎసి బీచ్ క్రిస్మస్ | 12 |

**లోకోక్తి :** గతం గురించి ఆలోచించి భవిష్యత్తును పాడుచేసుకోవడం మూర్ఖుల లక్షణం - అగధాన్

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి...)

మరెందరు వాటికి లోబడుతున్నారు? ఆలోచించాలి. మనసుకు ప్రశాంతత చేకూరేది ఆధ్యాత్మికతలోనే. అందునా దేవుని వాక్యము (మాటలు) లోనేనన్నది నిర్వివాదాంశం!

దేవుని వాక్యమెరిగిన ప్రతి వారు దాన్ని ఎరుగని ఇతరులకు చేరవేయుట అందరికీ మేలు చేస్తుంది. లోకంలో గల వస్తువులను గురించి, మంచి చెడులను గురించి చర్చిస్తూ ఇతరులకు చేరవేయుటకు ఉత్సుకత చూపేవారెందర్నో చూస్తుంటాం. అందులో చెడుని చేరవేసే వారే దురదచెవులు గలవారు. మంచిని చేరవేసేవారు మన్నన పొందగలరు. మనమైతే దేవుని వాక్యాన్ని చేరవేయుటకు ఉత్సుకతను చూపాలి. అట్టి వారి జీవితాలెంతో ఆశీర్వదించబడతాయన్నది బైబిలు భరోసా. అందువల్ల లోకంలో అనేక చోట్ల ప్రజలు సుఖశాంతులతో అలరారుచుండుట చూడగలుగు తున్నాం, వినగలుగుతున్నాం. అందు మన ప్రాంతాలూ ఉన్నాయి. కోట్లాది కుటుంబాలున్నాయి. అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నా.

దేవుడే సర్వలోకాలకు నాథుడు కాదను వారు ఈ విశ్వాన్ని గురించి పూర్తిగా చెప్పలేరు. నక్షత్రగ్రహ సముదాయాలకు అవి తిరిగే స్పీడును, తిరుగుటలోగల సమయాసమయాల తేడాలను ఎవరు నిర్ణయించారు? అంత కచ్చితంగా అవెలా తిరుగుతున్నాయంటే అట్టివారిదగ్గర జవాబు ఉండదు. ప్రతీరోజు శాస్త్రవేత్తలు ఈ విశ్వంలో వింతలను తెల్సుకుంటూనే ఉంటున్నారు. దానికి అంతులేదు. ఎందుకంటే కనిపెట్టింది 10వ వంతు, కని పెట్టాల్సింది ఇంకా 90 వంతులపైనే ఉందని వారే చెబుతుంటారు. అవును! అది నిజం!! అందుకు నిదర్శనంగా దేవుని గురించి, ఆయన జ్ఞానమైన యేసుక్రీస్తుని గురించి తెలిపే బైబిలు ఏమంటుందో చూద్దామా మరి.

★ **ఆయన ఊపిరి విడువగా ఆకాశవిశాలములకు అందము వచ్చును... ఇవి ఆయన కార్యములలో స్వల్పములు. ఆయనను గూర్చి మనకు వినబడుచున్నది మిక్కిలి మెల్లనైన 'గుసగుస' శబ్దముపాటిదే గదా.**

లోకాలను, ప్రస్తుత పరిస్థితులను గురించి దేవుడెంత చక్కని మాట వ్రాయించి ఉంచారో చదివారుగా. ఆయన కార్యాల్లో స్వల్పములేనన్నది దేవుని మాట. వాటిని వివేచించుట ద్వారా దేవునిని మనమెరుగుతుంది కేవలం గుసగుసల్లాంటిదేనని దేవుని వాక్యం సాక్ష్యమిస్తుంది. దేవున్నెరగాలంటే ఏం చేయాలి? బైబిలును పరిశోధించాలి. అపుడు లోకాలను గురించి తద్వారా దేవుని గురించి ఎరుగగలం. మన చేతిలో 'ఒకే' పుస్తకంగానున్న బైబిలును పరిశోధించుట ద్వారా సమస్తాన్ని తెలియజేయుటకు ఇష్టపడిన దేవుడెంత మంచివాడో! అట్టి దేవునికి కృతజ్ఞతలు చెబుతున్నా. దేవుని కుమారునిగా ఈ లోకానికి వచ్చిన యేసుక్రీస్తు దేవుని 'సర్వోన్నతత్వాన్ని' ప్రపంచానికి బయల్పరచారన్నది జగద్విదితం. దేవుడెలా ఉంటారు? ఆయన ఉద్దేశ్యాలేంటి? ఆయన మననుంచి ఏం కోరుతున్నారు? తదితర విషయాలను మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో తనయందు నెరవేర్చి చూపారు. తన జీవన విధానంద్వారా లోకంలో ఎందర్నో ప్రభావితం చేశారు. వాటిని గ్రంథస్థం చేశారు దేవుడు. ఆ గ్రంథమే బైబిలుగా మన చేతుల్లో ఉంది. అందున్న వాక్యాలు మన హృదయాల్లో నిండాలి. తద్వారా మన బ్రతుకులు పండుతాయి. హృదయం నిండినదాన్ని బట్టి నోరు మాట్లాడుతుందన్న దేవుని వాక్యం అందరిలోనూ నెరవేరాలి. అట్టివారే దేవుడు 'సర్వలోకనాథుడని' నిశ్చయంగా చెప్పగలరు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ద్వారానే లోకములు ఏర్పాడ్డాయన్న బైబిలు మాటనూ చెప్పగలరు. విన్నవారనేకులను ఒప్పించగలరు. తాము సుఖశాంతులతో జీవిస్తూ అనేకులను జీవింపజేయగలరు. అందుక్కారణం అట్టి వారందరూ జీవము గల దేవుని పూజిస్తూ... అనుసరించుటయే.

దేవుడు 'సర్వలోకనాథుడని' బయల్పరచే అనేక బైబిలు వచనాల్లో ఓ వచనం చదివి గ్రహించండి. సర్వాన్ని మనకింత సుళువుగా 'బైబిలు ద్వారా' తెలిపిన 'దేవునికి స్తోత్రము' చెల్లించండి.

★ **ఆయన(దేవుని) సైన్యములారా... సూర్యచంద్రులారా... కాంతిగల నక్షత్రములారా... పరమాకాశములారా, ఆకాశముపైనున్న జలములారా యెహోవా ఆజ్ఞ ఇయ్యగా అవి పుట్టెను.. ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు. "ఆయన వాటికి కట్టడ నియమించెను ఏదియు దాని నతిక్రమింపదు".**

ఈ వివరణ మొదట్లో వివరించిన దానికి పైన చదివిన దేవుని మాటే ఆధారము. దేవుడెంత గొప్పవారో.. ఆయన కుమారుడైన యేసుక్రీస్తు లోకం కోసం చేసిన కార్యాలు, బోధలు ఎంత గొప్పవో ఆలోచించండి. సృష్టిని గురించి ఆలోచిన్నకొద్దీ దేవుని ఉన్నతత్వం అర్ధమవుతుంటుంది. దేవుడు ఓ మానవుని ఆనాడు ప్రశ్నించిన ప్రశ్నగా బైబిల్లోనున్న మరో దేవుని మాటను.. కాదుకాదు ప్రశ్నను చదవండి గ్రహించండి జవాబిచ్చేందుకు ప్రయత్నించండి. లేదా జవాబుకై బైబిలును పరిశోధించండి. ఆశ్చర్యకర సంగతులెన్నో నిరంతరం తెలుస్తూనే ఉంటాయి.

★ **నీవు ఇతనితో సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు అని పరిశుద్ధుడు అడుగుచున్నాడు.**

**మీరు కన్నులు పైకెత్తి చూడుడి 'వీటిని' ఎవడు సృజించెను? వీటి లెక్కచొప్పున "వీటి సమూహములను బయలుదేరజేసి వీటికన్నిటికి పేరులు పెట్టి పిలుచువాడేగదా."**

**తన అధిక శక్తిచేతను తనకు కలిగియున్న బలాతిశయముచేతను 'ఆయన' "యొక్కటియైనను విడిచిపెట్టడు"**

పై లేఖనాన్ని చదివారుగా! ఎంతో ఆశ్చర్యం కల్గించుటలేదూ.. దాన్ని గ్రహిస్తే ఆహా! దేవుని సర్వోన్నతత్వమెంతటిది అన్పించక మానదెవరికైనా. అట్టి దేవున్ని ఎవరితో పడితే వారితో సాటిచేయరాదు. విశ్వంలోగల నక్షత్రగ్రహ సముదాయాల సంఖ్య ఎంతో ఇప్పటికీ మనకు తెలియదు. కానీ దేవుడు వాటిని బయలుదేరజేస్తున్నాడని, వాటిలో ఒక్కదానినీ విడువక పేర్లుపెట్టి పిలుస్తున్నాడని తన సర్వోన్నతత్వాన్ని పై లేఖనం ద్వారా బయల్పరచుకున్నారు. వాటితో ఏర్పడ్డవే లోకాలు. ఆ లోకాలకు నాథుడు దేవుడేనన్నది బైబిలు నిశ్చయంగా చెబుతుంది. కాబట్టి 'సర్వలోకనాథుడైన' దేవునిని ఎరిగేందుకు బైబిలును పరిశోధించండి. దేవుని పిల్లలుగా మారండి.. మీ మనసులు ఆయనవైపు మరల్చండి. అట్టి వారందరి హృదయాల్లోనూ దేవుడు స్థిరనివాస మేర్పరచు కొంటారు. అప్పుడు సమాధానము దానంతటదే వస్తుంది. అట్టి 'దేవునికి స్తోత్రము.'

❑ సంఘము :
స్థాపించబడిందెప్పుడు? పేతురు బోధలవల్లా?
❑ బాప్తిస్మము
ఎప్పుడు, ఎలా మొదలైంది? అంతకు ముందుకాలంలో ఉందా?
❑ అపొస్తలులు
పాతనిబంధనలో ఉన్నారా? లేక కొత్తనిబంధనలోనేనా?
❑ సువార్త :
మొదలైందెప్పుడు? ఎవరు మొదలుపెట్టారు?
❑ క్రీస్తువారు :
క్రైస్తవులన్పించుకున్నది ఎవరు? ఎలా?
❑ శిష్యులు :
శిష్యులన్పించుకున్నది ఎవరు? ఎలా?

**ఇత్యాది విషయాలన్నింటిపై సంచలనాత్మక వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారు. తప్పక చదవండి. చదివినవారు వీలున్నంతమట్టుకు అందుబాటులోనున్న అందరికీ తెల్పండి.**

# బైబిల్ సొసైటీ ఎగ్జిబిషన్స్

**నవంబర్ 11, విశాఖపట్నం :** బైబిల్ సొసైటీ తరపున కొన్ని జిల్లాల్లో ఎగ్జిబిషన్ కమ్ సేల్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌లో బైబిల్సే గాక ప్రముఖ రచయితల పుస్తకాలను అందుబాటులో ఉంచారు. 'డిస్కౌంట్'లో బైబిల్స్ అమ్ముట ఉపయోగపడింది. ఇటువంటివి రాష్ట్రమంతా పెట్టాలని విశ్వాసులు కోరుతున్నారు. ప్రతిజిల్లాలోను ప్రతినెలా ఇటువంటి పుస్తక ప్రదర్శనలు, అమ్మకాలు నిర్వహిస్తే అందరికీ ఎంతో సౌలభ్యంగా ఉంటుందంటున్నారు. దీనివల్ల బైబిల్లను బ్లాకులో అమ్ముకొనేవారికి చెక్ పెట్టినట్లుంటుందని కూడా విశ్వాసుల అభిప్రాయం వెలిబుచ్చుతున్నారు. విశాఖలో జరిగిన ఎగ్జిబిషన్ తాలూకా ఫోటోలే ఇవి. ఇక్కడ బ్రదర్ ఎం.జె. వెబ్‌స్టర్ పర్యవేక్షణలో పుస్తక ప్రదర్శన, సేల్స్ జరిగింది. గతరెండేళ్లుగా రిఫరెన్స్ బైబిలుఅందుబాటులో లేవు. ఆకొరత కొట్టొచ్చినట్లు కన్పించింది. బైబిల్ సొసైటీవారు విశ్వాసుల కోరికను ఎలా తీర్చనున్నారో చూడాల్సిందే!






క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 7 2012 డిసెంబర్ 1-15



# పర్యవేక్షణ

క్రైస్తవుల్లో మరింత పెంపొందాల్సిన వాటిలో 'పర్యవేక్షణ' ఒకటి. అవును, ఇది ముమ్మాటికి నిజం. కాపర్లు నిరంతరం విశ్వాసుల కుటుంబాల స్థితిగతులను పర్యవేక్షించాలి. వాటి బాగుకై అహర్నిశలు శ్రమించాలి. అలా లేనివారెవరూ 'కాపర్లు' అనబడరు. వారు విశ్వాసులపై ఆధారపడి ఆయాచితంగా బ్రతికేస్తున్న వాళ్లే. అలాగే విశ్వాసులూ కాపర్లపై పర్యవేక్షణ కలిగుండాలి. అలాగే మా బోటి రచయితలు, పత్రికాధిపతుల రచనలపైనే కాదుగాని వారి బ్రతుకులెలా ఉన్నాయన్న దానిపై పర్యవేక్షణ మీరు కలిగుండాలి. మీరిస్తున్నవి ఎలా సద్వినియోగమౌతున్నాయో చూడాలి. దుర్వినియోగమైతే నిలబెట్టి ప్రశ్నించాలి. సమాజానికి తెలపాలి. బ్రతుకులను బట్టబయలు చేయాలి. ఎవరికీ భయపడాల్సింది లేదు. ఎవర్నీ ఏమీ అనరాదు, దేవుడే చూచుకొంటాడన్న ధురాభిప్రాయం అనేకులు కలిగున్నారు. అట్టి అభిప్రాయం ఎవరూ కలిగుండరాదు. అది సాతాను తంత్రం. వాడు ఇట్టి అనేక అభిప్రాయాలను క్రైస్తవుల్లో జొప్పించాడు. అందువల్ల 'ఏది దేవుని మాట, మరేది సాతాను బాట' అన్న సంగతులెరుగుటకు అందరూ ప్రాముఖ్యతనివ్వాలి. దేవుని మాట - రక్షిస్తుంది, మహిమ పరుస్తుంది, తుదకు పరలోకానికి చేరుస్తుంది. సాతాను బాట తప్పులను చేయిస్తుంది. అవి చేసే వారిని ఖండించకుండా వారికి బుద్ధిచెప్పకుండా ఇతరులను నిరోధిస్తుంది. ఎలాగంటే.. అది మీపని కాదు, దేవుడే చూచుకొంటాడని నమ్మబలుకుతుంది. తద్వారా అందర్నీ 'తన బాట'లో నడుపుకొనేందుకే ప్రయత్నిస్తుంది. తుదకు ఇక్కడ జీవితాన్ని కష్టాలు, కన్నీళ్లమయం చేస్తుంది. 'కుటుంబ సాక్ష్యాలను' నాశనం చేస్తుంది. తుదకు నరకానికి చేరుస్తుంది. కాబట్టి 'పరలోక' 'నరలోక' సంగతులన్నిటిలో జాగరూకులై 'పర్యవేక్షణ' కలిగుండండి. జాగ్రత్త సుమా!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

# క్రిస్మస్ వచ్చేసింది!

డిసెంబర్ నెలలో సందడంతా క్రైస్తవులదే. ప్రతియేట ప్రపంచమంతా ఓ గొప్ప పండుగగా జరుపుకునే క్రిస్మస్ ఈ నెలలోనే వస్తుందన్నది అందరికీ తెలిసిందే. కొందరు ఈ పండుగను ఆచరిస్తే, మరికొందరు వ్యతిరేకిస్తారు. ఇతరులు అనేక పండగలు చేసుకుంటున్నారు గదా క్రైస్తవులమైన మనం క్రిస్మస్ చేసుకుంటే తప్పేంటన్న వాదనలు విన్పించేవారూ ఉన్నారు. క్రీస్తు పుట్టిన తేది మనకు తెలియనప్పుడు మనం ఎలా చేసుకుంటామని విమర్శించేవారు కలరు. ఇలా రకరకాల వాదనలు ఎప్పటికప్పుడు ఉంటూనే ఉన్నాయి.

ఎన్నో దశాబ్ధాలుగా జరుగుతున్న ఈ పండుగను ఆచరించేవారు ప్రపంచమంతటా ఉన్నారు. కొన్ని దేశాలైతే డిసెంబర్ మొదటి తేదీనుండి జరుపుకొనుట చూస్తున్నాం.. వింటున్నాం. పండుగ వాతావరణం నెలకొల్పుటలో ఎంతో సొమ్ము పెడతారు. కొత్త బట్టలు, ఇంటిమీద స్టార్, ఇంటిబయట క్రిస్మస్ ట్రీ, ఇల్లంతా అలంకరణ ఇలా ఎవరి స్థోమతకు తగ్గట్టు వారు జరుపుకుంటారు ఈ పండుగను. ఇంట్లోనే గాకుండా చర్చస్‌లోనూ ఈ పండుగకు ప్రాముఖ్యతనిస్తారు. పిల్లలకైతే సందడే సందడి. సండేస్కూల్ కాంపిటీషన్స్, ప్రైజ్‌లు, ఆటలు, పాటలు ఇలా చాలానే ఉన్నాయి. బంధువులను, స్నేహితులను ఇళ్లకు పిలిచి పిండివంటలు, ఇతరేతర ఆహార పదార్ధలు తయారుచేసి పంచిపెట్టుట షరామామూలే. ఆ రోజు గడిచాక... ఏముంది ఎప్పటివలే సాధారణ జీవితం. క్రీస్తు పుట్టారని సంతోషించేది ఒక్కరోజేనా? మిగిలిన సంవత్సరమంతా సంతోషించరా? ఆ ఒక్కరోజు సంతోషించడానికేనా మనం క్రైస్తవులుగా మారింది? ఎల్లప్పుడూ సంతోషించుడి అన్న దేవుని మాటను వీరు మరిచారా? అన్న సందేహాలను ఎంతోమంది వాక్యప్రేమికులు వ్యక్తపరుస్తున్నారు.

కొంతమందైతే... ఈ పండుగ పేరున అనేకులకు సహాయం చేస్తున్నామన్న వాదనా వినిపిస్తుంటారు.

**అందుకు క్రైస్తవ పండితుల వివరణ చదవండి :** సహాయం చేయుట తప్పుకాదు గాని దానికి రోజులను చూచుట సరికాదు. క్రిస్మస్ రోజున చేసే సేవలకు సంవత్సరమంతా వేచియుండుట ఎంతవరకు సమంజసం. సంవత్సరానికి ఒక్కసారే ఏదో పండగనో, పబ్బమనో సేవచేస్తున్నారని దేవుడు కూడా అలానే మీ జీవితాల్లో చేస్తే మీ పరిస్థితేంటి? బైబిల్ ప్రకారం మనకు వెయ్యి సంవత్సరాలు ఆయనకు ఒక దినమన్నారు. అలాంటిది ఆయన మీలాగా సంవత్సరమాగితే... మీ జీవితాల్లో ఎన్ని తరాలు గడిచిపోతాయి. ఒకసారి ఆలోచించాలి! అలాగని ఎల్లప్పుడు ఆనందించ మన్నారుగదాయని మనలో మనమే ఆనందించుట కంటే ఎదుటివారిలో కూడా ఆ ఆనందాన్ని ఏదో విధంగా నింపాలి. క్రీస్తును మన జీవితాల్లో కన్పర్చాలి. ఆ ఒక్కరోజే ఇల్లు డెకరేషన్‌తో దగదగలాడినంత మాత్రాన సరిపోదు. ఆ ఇంట్లో ఉండేవారి జీవితాలూ దేవుని వెలుగును వెదజల్లాలి. ఇది గ్రహించి జీవిస్తే దేవుడు చెప్పిన మాటను నెరవేర్చినవారమౌతాము. ఎల్లప్పుడు ఆనందించుడి అన్న మాట మనలో నిత్యం నెరవేరుతూనే ఉంటుంది. అదే మాదిరిని మన పిల్లలూ చేస్తారన్నది ఎరగాలి. తద్వారా వారి పిల్లల్లోను అదే ఒరవడిని కొనసాగిస్తారు. అంతేగాని లోకాచారాలను అనుసరిస్తూ మన పిల్లలను కూడా నడిపించుట దేవునికి వ్యతిరేకం. ఎందుకంటే దేవుని లేఖనం మనలో నెరవేరాలే గాని లోకాచారాలు కాదు. లోకం మనతో ఎక్కడికీ రాదు. మనమే లోకాన్ని విడిచి వెళ్లిపోవాలి. దేవుడైతే మనతో ఎల్లప్పుడూ ఉంటారు. అందుకే ఎల్లప్పుడు దేవునిలో ఆనందించాలి. ఇది గ్రహించి జీవిస్తే రోజూ క్రిస్మసే... రోజూ దేవునిలో ఓ క్రొత్త అనుభూతే.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు, 9393121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

***Head Office :*** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
***Branches :*** **MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

చాకిరేవు


-ఎడిటర్

# ఆస్తులు కూర్చుటెందుకు?!

## ★ మోసపోకుడి దేవుడు వెక్కిరించబడడు.

క్రైస్తవలోకంలో ఎందరో ఒకనాటి తమస్థాయి హీనమని నేడెంతో ఘనమని ప్రకటించుకొనుట చూస్తుంటాం. మంచిదే, దేవునికే మహిమ. అటువంటి వారు ఆ మహిమను దేవుని కెన్నాళ్ళు ఉంచుతున్నారు? ఆలోచించాలి. ఒకనాటి వీరి ప్రయాసను చూసిన ప్రభువు వీరినినమ్మి వీరిని అంతటివారిగా చేసుండొచ్చు? తన పరిచర్య 'ఎంతో సక్రమంగా' జరిగిస్తారని నమ్మిన దేవుని పరిచర్యలో వీరు చేయునదంతా 'అక్రమమే'! ఈ విషయం వీరి జీవన విధానం చూస్తే ఇట్టే అర్థమైపోతుంది ఎవరికైనా అన్న చర్చలే విశ్వాసుల్లో అనేక చోట్ల వినగలం, చూడగలం. వీరి బ్రతుకుల్లో తెల్లవారితే చాలు ఆస్తుల లెక్కలే. క్రీస్తు మాటలు ఆచరణలు వీరి జీవితాల్లో మచ్చుకు కన్పడవు. అవెప్పుడో మరిచిపోయినట్లే కన్పడతారు. వీరి చెంతకు ఎవరైనా కాపరి, విశ్వాసి, సువార్తకుడు లేక ప్రభువు పరిచర్యను చేయువారు వెళ్తే వీరినోటంట అనర్గళంగా ప్రభువును గూర్చి మాటలే వస్తాయి. లేఖనాలెన్నో వల్లెవేస్తారు. వారితో మాత్రమే ప్రభువును గూర్చి తెగ చెప్తుంటారు. ఒకనాటి దినాల్లో వీరెంతో ప్రయాసతో తిరిగిన ఊళ్ళు వీరికేమాత్రం గుర్తురావు. ఆరోజులే వేరండి! అంటారేగాని ధనం కల్గిన తర్వాత రోజులెలా మార్తాయో వీరిని చూసి గ్రహించవచ్చు. **మారేవి రోజులు కావు. రోజులెప్పుడు ఒకలానే ఉంటాయి. దేవుడు చేసిన నియమాన్ని అవిదాటవు. వాటికా స్వాతంత్ర్యత లేదు. స్వాతంత్ర్యమున్న మనుష్యుల్లోనే మార్పు. మన పాపాల్ని బట్టియే దేవచిత్త ప్రకారం ప్రకృతిలో మార్పని బైబిలు ఖండితంగా చెప్తుంది. ధనం లేని దినాల్లో దేవుడెల్లప్పుడు గుర్తుంటారు. సేవసేవంటూ ఊర్లన్నీ తిరుగుతూ బ్రతుకును గడుపుతారు. దేవుడు తగుమాత్రం సహాయం ఎవరిద్వారానైనా చేస్తే ఇక వారి వెంటే పడి ప్రభువును ప్రక్కన పడేసే వారెందరో. నేడు విదేశీ, స్వదేశీ దానాలు పొంది ధనవంతులుగా చలామణి అవుతున్న వారిలో అత్యధిక శాతం వారు ఈ కోవలోకే వస్తారనుటలో సందేహంలేదు.** విదేశీయులైనా స్వదేశస్థులైనా వారిచ్చింది పరిచర్యకు. పరిచర్యలో మొదట దేవుని కోసం, తర్వాతే మన కోసం అన్న ఆలోచన అందరూ కలిగుండాలి. అనగా మొదటంతా దేవునికోసం ఖర్చుచేయాలి. **దేవుని పని మనం చేస్తే మన పని దేవుడు చేస్తాడు. అదే విశ్వాసమంటే.** ధనమొచ్చిన తర్వాత ఎందరో సేవకుల్ని ఆ ధనమే పాలిస్తుంది. దేవుడు వారి క్రియల్లో కనబడరు. ఇన్‌వెస్ట్‌మెంట్లు అనేక రూపాన వీరి జీవితాల్లో కన్పడుతుంటాయి. అనేక విలాస వస్తువులు వీరిండ్లంట ఉంటాయి. కొన్ని అవసరం లేకున్ననూ మెహర్బానీకి కొంటారు. కొందరి ఇండ్లు, ఇండ్ల స్థలాలకైతే లెక్కేతెలియదు. మరికొందరైతే ఊళ్ళకు ఊళ్ళే కొనేయాలను కుంటుంటారు. తద్వారా తమ ఆధిక్యత కనబర్చవచ్చునని వీరి ఉద్దేశమేమో! అవన్నీ కొవడం తప్పని చెప్పట్లేదు కానీ ఎలా వచ్చిన సొమ్ముతో అవి కొంటున్నారు? ఆలోచించాలి. బైబిల్లో ఎక్కడైనా క్రీస్తు ఆస్తులు కూర్చమన్నారా? ఆత్మలు కూర్చమనే కదా మనకి చెప్పారు. మరెందుకు క్రీస్తు పేరున ఉదారంగా వచ్చిన సొమ్ముతో ఆస్తులు కొనుట. వాటివలన క్రీస్తుకేం లాభం, వీరికి వీరికుటుంబాలకే లాభం. దేవుడు అనుమతించక పోతే వీరెంత కూర్చిననూ వీరు వీరి కుటుంబాల వారు వాటిని అనుభవించగలరా? ఆలోచించండి. మరెందుకు అనవుసరంగా వృధా ప్రయాస. ఏమీ లేనివాడు సహాయం చేసిన దేవుడు కడవరకు సహకరించరా? కుటుంబాన్ని కాపాడరా?అన్న సందేహాలు క్రైస్తవులకు ఉండ తగునా? సందేహమున్నవారే ఆస్తులు కూర్చుకుంటూ అవే వారిని, వారి కుటుంబస్తులను కాపాడతాయని భ్రమపడతారు. అట్టి వారు చేయు సేవ ఆస్తులు కూర్చుటయే. వారికున్నది దేవునియందు ఆవిశ్వాసమే. ఏమీలేని నాడున్న విశ్వాసం అన్నీ కల్గిననాడు లేకపోవుట ఎంత దౌర్భాగ్యం. సొంత సొమ్ముతో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసి ఆస్తులు కూర్చుకుంటే ఎవరికి తప్పనిపించదు. సేవాపరిచర్యలకొరకు దేవుని వలన ఇవ్వబడిన దానం ఆస్తులుగా మార్పు చెందుట దేవుని మోసగించుటయే. దేవుని మోసగించుట మనుష్యులకు సాధ్యంకాదు. అయినాసరే అట్టివారు కొన్నాళ్ళ వైభోగాలను అనుభవించుటను దేవుడెందుకు చూస్తూ ఊరకున్నారు? అన్న అనుమానం మీకొస్తే అది దేవుని ఉచిత కృప మాత్రమేనని గ్రహించాలి. ఎందుకంటే వీరు మార్తారని ఎవరైనా హెచ్చరించినా, బుద్ధిచెప్పినా మారొచ్చని దేవుడు వహించిన దీర్ఘశాంతమే అది. ఇది లేఖనసత్యం. గద్దించువారిని దేవుడు లేపి వీరిని గద్దించినా ఆ గద్దింపును వీరు పెడ చెవిన పెడితే జరిగే దారుణాలు అంతింతని చెప్పలేం. **దేవునికి దీర్ఘశాంత ముంటుందని వ్రాయబడిందేగాని శాస్వత శాంత ముంటుందని వ్రాయబడలేదని గ్రహించాలి.** ఇతరులు చేసిన సహాయంతో ధనవంతులుగా చలామణి అవుతున్న వీరి జీవితాల్లో 'దేవుని శాంతం' ఎప్పట్నుండి మొదలైందో ఎవరికెరుక? ఆ శాంతమే దీర్ఘశాంతమై అది ముగిసే కాలం రాకమునుపే అట్టివారు మారుట మంచిదని గ్రహించాలి. ఏమీలేని రోజుల్నుండి నేటివరకూ ఏలోటూలేకుండా చూసే దేవుడే మన జీవితం కడమట్టుకు చూడగల సమర్థులని విశ్వసించి ఆచరణలో చూపాలి. మన మట్టుకే కాదు గాని మన కుటుంబసభ్యుల వల్ల ఆయన సేవాపరిచర్యలు జరిగేంత కాలం ఆయన కాచికాపాడ గల సమర్థులని గ్రహించుట అత్యావశ్యం. ప్రియులారా! క్రీస్తును నమ్మిన తర్వాత మన బ్రతుకుల్లో అనేక శ్రమలు రాక తప్పదు. తగు సహాయం దయ చేస్తూ విడుదలనిచ్చే దేవున్నే మనం కలిగున్నాం. కాబట్టి మన బ్రతుకుకాలంలో మన పిల్లలకు బైబిలును నేర్పుదాం.వారికి బ్రతుకును దేవుడే నేర్పుననుటలో సందేహం వలదు. దేవునికి అప్పగించుకొన్న ప్రతి కుటుంబం క్రమక్రమంగా ఈ లోకంలో కూడా ఆశీర్వదించబడుట తథ్యం. ఇది లేఖన సత్యం.


***మన జీవితాల్లో అట్టి ఆశీర్వాదాలు మెండుగా పొందా లంటే మనల్ని నమ్మి దేవుడు అప్పగించిన తన పనిని ఎటువంటి మోసాలకు తావు లేకుండా చేయాలి. మోసగించుటకు ప్రయత్నించి కుటుంబంలో కష్టాలు, నష్టాలతో అల్లకల్లోలం మీయంతట మీరే సృష్టించుకోకండి. కుటుంబ సాక్ష్యం పోగొట్టుకోకండి. దేవుని ఎవరూ మోసగించలేరు జాగ్రత్త సుమా!***



క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలుపుతున్న విశాఖ జిల్లా కలెక్టర్ వి. శేషాద్రి, వేదికపై ఎఐసిసి(విశాఖ) అధ్యక్షులు పాస్టర్ ఎ.రవిబాబు, రాష్ట్రనాయకులు ఇ. సుధాకర్ తదితరులు.

# కలెక్టర్ ముఖ్య అతిథిగా విశాఖ ఎఐసిసి 'ఫ్యామిలీ క్రిస్మస్'

***డిసెంబర్ 4, విశాఖ :*** స్థానిక ట్రినిటి లూథరన్ చర్చిలో డిస్ట్రిక్ట్ కలెక్టర్ వి. శేషాద్రి (ఐఎఎస్), ముఖ్య అతిథిగా విశాఖ ఎఐసిసి 'ఫ్యామిలీ క్రిస్మస్' జరిపింది. అధ్యక్షులు పాస్టర్ ఎ. రవిబాబు, గౌరవాధ్యక్షులు ప్రొ. పి. శామ్‌కుమార్, పాస్టర్ జి.స్టీవెన్ పీటర్, ట్రినిటి లూథరన్ సంఘఛైర్మన్ పురుషోత్తంలు వేదికనలంకరించిన వారిలో ఉన్నారు. క్రైస్తవులకు ప్రభుత్వం ద్వారా అవసరమయ్యేవాటిలో కొన్నిటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తగు విధంగానే ఆయనా స్పందించారు. పేదలకు, విధవరాండ్రకు, విద్యార్థులకు కలెక్టర్ ద్వారా చీరలు, సహాయాలు అందించారు. మరిన్ని కార్యక్రమాలు చేయ ఆసక్తి కన్పరుస్తూ వక్తలు ప్రసంగించారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేసారు. క్రిస్మస్ సందర్భంగా కేకులను పంచారు.క్రొవ్వొత్తులను వెలిగించారు.


రెవ. రోలెండ్ విలియమ్స్


ప్రొ. పి. శామ్ కుమార్


పాస్టర్ ఎ.రవిబాబు


రెవ. జి. స్టీవెన్ పీటర్


పి. రాజ్ పురుషోత్తమ్



# డా.జాన్‌వెస్లీ... దుమారం?



యంగ్ హోలీ టీం, రాజమండ్రి, డా.జాన్‌వెస్లీ పై జరుగుతున్న ప్రచారంలో నిజానిజాలేంటి? క్రైస్తవులెలా ఉండాలి? ఎలా ఉండాలని బైబిల్లో వ్రాయబడింది? బోధలైనా, రాతలైనా ఎలా ఉండాలి? ఎంత వరకూ ఉండాలి? దీనికి బైబిలు ఎంత వరకు అనుమతిచ్చింది? తప్పు చేయుట ఎంత తప్పో దాన్ని సమర్థించుట అంతే తప్పు. అలాగే ఇతరుల తప్పులు ఎత్తిచూపేవారు ముందుగా తమ బ్రతుకులను, కుటుంబ సాక్ష్యాలను లోకానికి చూపగలగాలి. ఇలాంటి విషయాలెన్నిటిపైనో రాష్ట్రవ్యాప్తంగా రకరకాలుగా క్రైస్తవుల్లో చర్చలు జరుగుతున్నాయి. ఆయా చర్చల్లో కొన్ని మా వినికిడిలోకొచ్చాయి. అందువల్ల అటువంటి అనేక విషయాలపై 'క్రైస్తవనాడు' సంచలనాత్మక వివరణ ఇవ్వనుంది? అందుకు సంబంధించి ప్రముఖులన్పించుకుంటున్న వారి వాదనలెలా ఉన్నాయోకూడా వీలును బట్టి ఇవ్వగలం. – తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో.

# అభినందనలు..!



**విశాఖలో ప్రముఖ చర్చ్ అయిన**
**'త్రినిటి లూథరన్ చర్చ్'కు ఛైర్మన్‌గా ఎన్నికైన**
**శ్రీ పి. రాజ్ పురుషోత్తమ్ గార్కి**
**అభినందనలు...!**
**- విశాఖ క్రైస్తవ నాయకులు, కాపర్లు మరియు సంఘవిశ్వాసులు.**

## క్రైస్తవుల్లో ధనవంతులు ఉండకూడదా?
## ధనం సేవకు, పరలోకరాజ్యానికి ఆటంకమా?
## ప్రార్థన చేస్తే సాతాను పారిపోతాడా?

*(వివరణ త్వరలో...)*

**మోసపు మాటలు, ఈమెయిళ్లు నమ్మి అప్పనంగా కోట్లు సంపాదించొచ్చు అనుకొంటూ లక్షలు పోగొట్టుకున్నవారు దురాశాపరులు. వారెట్టి పరిస్థితిల్లోను క్రైస్తవులనబడరు!**

**అవునా? కాదా?**

# దైవాజ్ఞ ధిక్కారులు.. దైవ ద్రోహులు.. మోసగాళ్లు !

## యేసుక్రీస్తు పరిచర్యలంటే ఆస్తులు పోగేసుకోవడం కాదు 'సామ్రాజ్యాలు' నిర్మించుకోవడమంతకంటే కాదు!

**మరేంటి దీనికి జవాబు...?! :** 'సేవకివ్వబడినవి 'నాడు' ఎవరి 'అక్కర' కొలది వారికి యేసు శిష్యులు 'పంచిరని' బైబిల్లో చదువుతున్నాం.

'నేడు' క్రీస్తు వారమని చెప్పుకొంటున్న బోధకులెందరో అనేకులిస్తున్నవి ఎవరికి వారు తమకు ఆస్తులుగా మారే 'సామ్రాజ్యాలు' నిర్మించుకుంటున్నారు. ఇదేనా క్రీస్తు చేయమన్నది? క్రైస్తవులు చేయాల్సింది? అట్టి వారందరూ దైవాజ్ఞ ధిక్కారులు.. దైవ ద్రోహులు.. మోసగాళ్లు! అంటున్నారు 'దేవుని మనస్సెరిగిన'వారు.






➤ పావురం ఎముకల బరువు కన్నా దాని రెక్కల బరువే ఎక్కువ.

➤ 100 గ్రాముల ఆవు పాలలో 3.6 శాతమే కొవ్వు ఉంటుంది. అదే సీల్ చేపలు, తిమింగలాలు పాలల్లో 50 శాతం పైనే ఉంటుంది.

➤ పుదుచ్చేరి అంటే తమిళంలో 'కొత్త గ్రామం' అని అంటారు.

➤ ప్రపంచంలో ఊబకాయుల శాతం అధికంగా ఉన్న దేశం మెక్సికో. ఆ దేశ జనాభాలో 15 ఏళ్లు దాటిన వారిలో 69.5 శాతం ఉబకాయులేనట.

➤ నాగాలాండ్ అధికార భాష ఒక్కటే(ఇంగ్లీష్). సిక్కిం రాష్ట్రానికి 11 అధికార భాషలున్నాయి.




➤ మామిడిపళ్ల రుచి భారతీయులకు మూడువేల ఏళ్లుగా తెలుసు. మిగతా ప్రపంచానికి ఆ పండు 3-4 వందల ఏళ్ల నుంచి మాత్రమే తెలుసు.

➤ కారును గంటసేపు తుడిస్తే సుమారు 210 క్యాలరీలు ఖర్చవుతాయి.

➤ ఈ భూమ్మీద ఉన్న మనుషుల్లో ఎర్ర జుట్టున్న వాళ్లు మొత్తం జనాభాలో ఒకశాతం కంటే తక్కువేనట. కానీ స్కాట్లాండ్, ఐర్లాండ్ జనాభాలో ఎనిమిది శాతం ఎర్రజుట్టువాళ్లే.

➤ ఐరోపా, తూర్పు ఆసియా, ఆస్ట్రేలియా, ఉత్తర ఆఫ్రికాలతో పోలిస్తే ఉత్తర అమెరికాలో గురుత్వాకర్షణ శక్తి తక్కువ.

➤ నీలి రంగు కళ్లు జంతువుల్లో ఒక్క బ్లాక్ లెమూర్స్‌కే ఉంటాయి.



➤ భూమ్యాకర్షణ శక్తిని కనిపెట్టిన ఐజక్ న్యూటన్‌కి విపరీతమైన మతిమరుపు ఉండేదట!

➤ క్యాంపస్ అనేది లాటిన్ పదం. 'క్షేత్రం' అని దానర్థం.

➤ మనిషి చనిపోతున్నప్పుడు ముందుగా చూపు పోతుంది. తర్వాత రుచి చూసే శక్తి, ఘ్రాణశక్తి, స్పర్శ... ఆఖరుగా వినికిడి శక్తి నశిస్తాయి.

➤ సంప్రదాయానికి విలువ నిచ్చే యూదులు 'హిబ్రూ' భాష మాట్లాడరు. అది ప్రవక్తలు మాత్రమే మాట్లాడే భాష అని వారి నమ్మకం.

➤ ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కులో ఉంటాయి.

➤ మన జీర్ణాశయం రోజుకు సగటున 7.57 లీటర్ల జీర్ణరసాలను స్రవిస్తుంది.




➤ పుస్తకాలు రాయడం ద్వారా అంటే రచయితగా బిలియనీర్ అయిన మొట్టమొదటి వ్యక్తి 'హ్యారీపాటర్' ఫేమ్ జె.కె.రోలింగ్. ఇప్పటి వరకూ ఆమె రచించిన పుస్తకాలు ప్రపంచ వ్యాప్తంగా 45కోట్లకు పైగానే అమ్ముడయ్యాయి.

➤ ఒక కిలో తేనెను సేకరించడానికి పట్టులోని తేనెటీగలన్నీ కలిసి కనీసం నలభైలక్షల పువ్వుల మీద వాలతాయి. అందుకోసం అవి తిరిగే దూరం భూమి చుట్టుకొలతకు నాలుగురెట్లు ఉంటుంది.

➤ మానవశరీరంపై ఉండే సూక్ష్మజీవుల బరువు మనిషి బరువులో 0.01 శాతం ఉంటుంది.


➤ వెదురు మొక్కలు రోజుకు 36 అంగుళాల చొప్పున పెరుగుతాయి.



➤ బుధగ్రహం మీద ఉన్నప్పుడు కనిపించే సూర్యుడు... భూమ్మీద ఉన్నప్పుడు కనిపించేదానికన్నా రెండున్నరరెట్లు పెద్దగా ఉంటాడు.



➤ మిగతా పండ్లకు భిన్నంగా స్ట్రాబెర్రీ పండు పైభాగంలో విత్త నాలుంటాయి. అదీ... ఒక్కో పండుపై దాదాపు 200 వరకూ ఉంటాయి.



➤ కళ్లుమూసి తెరిచేలోగా పిల్లి 30మైళ్ల వేగాన్ని అందుకుని పరిగెత్తగలదు.

➤ అందరి దృష్టినీ ఎక్కువగా ఆకర్షించే రంగుల మేళవింపు... పసుపు మీద నలుపు అని ఒక అధ్యయనం.

➤ మేక కనుపాపలు మనలాగా గుండ్రంగా ఉండవు. ఇంచుమించు దీర్ఘచతురస్రాకారంలో ఉంటాయి.

# క్విట్ ఇండియా ఉద్యమంలో ఆంధ్ర క్రైస్తవుల పాత్ర



డా.జి.ప్రకాశ్ బాబు
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

క్రీ.శ.1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం భారతదేశ చరిత్రలో చాలా ప్రముఖమైన ఘట్టం. ఆ ఉద్యమం నేటికి 70సం॥లు పూర్తి చేసుకుంది. క్రీ.శ. 1992 క్విట్ ఇండియా స్వర్ణోత్సవ సంవత్సరం 1939లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. యుద్ధ సమయంలో ఆంగ్లేయులకు, భారతీయులకు మధ్యనున్న మైత్రీ సంబంధాలు తీవ్ర సంక్షోభానికి గురైనవి. క్రీ.శ.1940లో జవహర్‌లాల్ నెహ్రూకు గాంధీజీ ఇలా వ్రాసారు. మన పోరాటంలో తాడోపేడో తేల్చుకోవాలి. వెనుకడుగు వేసే ప్రసక్తి లేదు. క్రీ.శ.1942లో అలహాబాద్‌లో సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ముందు ప్రతిపాదించిన తీర్మానంలో బ్రిటన్‌కు భారతదేశాన్ని రక్షించే సామర్థ్యం లేదని గాంధీజీ వక్కాణించారు. క్విట్ ఇండియా తీర్మానాన్ని వార్ధా కాంగ్రెస్ కమిటీ అంగీకరించింది. బ్రిటీష్ వారికి సహకారాన్నందించేందుకు తన మనస్సు వ్యతిరేకిస్తుందని గాంధీజీ ప్రకటించారు.

అఖిల భారత కాంగ్రెస్ కమిటి బొంబాయిలోని క్రాంతి మైదానంలో ఆగష్టు 8, 1942న 'విజయమో, వీర స్వర్గమో' అనే నినాదంతో సత్యాగ్రహ విధానానికి గాంధీజీ చరమ గీతం పాడారు. ఆగష్టు 8నుండి ప్రారంభించబోయేది తన జీవితంలోనే పెద్ద ఉద్యమమని, దేశాన్ని దాస్యంనుండి విముక్తి చేయుటకిదే తుదిపోరాటమని గాంధీజీ ఉద్ఘాటించి 'సాధించు, లేక సమసిపో ( Do or Die )' అనే నినాదాన్నిచ్చారు. పటేల్, ఆజాద్, టంగుటూరి మొదలగువారు కూడా అట్టి భావాల్నే వెల్లడించారు. బ్రిటీష్‌వారిని భారతదేశం వదలి వెళ్ళిపొమ్మనే ఈ నినాదం దేశమంతా మార్మోగింది. ఆగష్టు 9న గాంధీజీ, టంగుటూరి, తెన్నేటి, నీలం సంజీవరెడ్డి మొదలగు 148మంది అగ్రనాయకులను ఆంగ్ల ప్రభుత్వం అరెస్టు చేసింది. కులమతాలకతీతంగా విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నాయకుల అరెస్టులతో రెచ్చిపోయిన ప్రజలు హింసాయుతమైన ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్నారు.

క్రైస్తవ విద్యాలయాలు, దేవాలయాలు, క్రైస్తవ యువకులలో స్వాతంత్ర్య బీజాలను నాటి, దేశదాస్య విముక్తికి తమవంతు కృషిచేయుటకు పురికొల్పినవి. ఇతర మతస్తులతో పాటు జాతీయాభివృద్ధికి తోడ్పడవలయుననునదే భారత క్రైస్తవుల అభిలాష. దేశీయ క్రైస్తవ అధికారులు, అనధికారులు, ఉదార సంస్కరణలను ప్రవేశపెట్టవలసినదిగా ఆంగ్ల ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసారు. వారి సామ్రాజ్యవాదాన్ని గర్హించారు కూడా. గాంధీజీ పిలుపుతో స్పందించిన దేశీయ క్రైస్తవ సమరయోధులు స్వాతంత్ర్య శంఖారావం ఊదారు. అట్టివారిలో న్యాయవాదులు జోసఫ్ బాప్టిస్టా (మహారాష్ట్ర), జార్జి జోసఫ్ (కేరళ), రాజకుమారి అమృతకౌర్ (లక్నో), డేనియల్ థామస్ (తమిళనాడు), ఆంథోని (ఆంధ్ర) మొదలగువారు ప్రసిద్ధులు.

ఆంధ్రలో సలగల బెంజమిన్ చీరాల (బాపట్ల మాజీ పార్లమెంటు సభ్యులు) విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని సబ్ మేజిస్ట్రేట్ కోర్టును మూసివేయించినాడని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించాడనే అభియోగముతో 14-2-1944నుండి రెండు సంవత్సరములు ఇండియా రక్షణ నిబంధనలు (Defence of India Rules 35 (4), 38 (5)) ప్రకారం అల్లిపురం జైలులో నిర్బంధించారు. అడ్డాల ఆనందరావు (కలవపూడి, కృష్ణా జిల్లా) రైల్వే నిబంధనలను ఉల్లంఘించి, రైలు పట్టాలు ఊడబీకారని, టెలిగ్రాఫ్ తీగెలను తెంచాడని శిక్షింపబడ్డారు. అప్పికట్ల జోసఫ్ (విజయవాడ) కాంగ్రెస్ ఆదర్శాలను బోధించే తరగతులను నిర్వహించాడని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని రక్షణ నిబంధనలను ఉల్లంఘించాడని 27-3-1943న 4నెలలు అల్లిపురం జైలులో శిక్షననుభవించాడు. చాట్రగడ్డ సామ్యేల్ (నందివాడ, కృష్ణా జిల్లా)ను ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నందుకు లాఠీదెబ్బలు తినిపించి, 24-12-1924నుండి 8నెలలు అల్లిపురం జైలులో నిర్బంధించింది ప్రభుత్వం. పసుపులేటి ఆమోసు (పాలకొల్లు), రైల్వేస్టేషన్, గూడ్సు షెడ్‌లపై దాడిచేసి వాటిని తగులపెట్టాడని, మద్యపాన విక్రయశాలలను పికెటింగ్ చేసాడని 12 కొరడా దెబ్బలు కొట్టి, 6 నెలలు జైలుశిక్ష విధించారు. భీమవరంలో బేతాళ జాన్ ఫ్రెడరిక్ తన ప్రధానోపాధ్యాయ పదవికి రాజీనామా చేసి క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని 9 నెలలు కఠిన కారాగార శిక్ష వేశారు. 9లో...




**డిసెంబర్ 3**

- ➤ క్రీ.శ.1984 మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుండి వెలువడిన విషవాయువులను పీల్చి దాదాపు మూడువేల మంది మరణించారు. పదిహేనువేల మందికి పైగా తీవ్ర అస్వస్థత పాలయ్యారు.

**డిసెంబర్ 4**

- ➤ క్రీ.శ.1922లో అమర గాయకుడు ఘంటసాల జననం.
- ➤ క్రీ.శ.1901లో 'మిక్కీమౌస్', 'డొనాల్డ్‌డక్' పాత్రల సృష్టికర్త వాల్ట్‌డిస్నీ అమెరికాలో జన్మించారు.

**డిసెంబర్ 6**

- ➤ క్రీ.శ.1971లో భారత్‌తో దౌత్యసంబంధాలను పాకిస్థాన్ తెగతెంపులు చేసుకుంది.

**డిసెంబర్ 8**

- ➤ క్రీ.శ.1967లో భారతదేశపు మొదటి జలాంతర్గామి ఐ.ఎన్.ఎస్.కాల్వరి నౌకాదళప్రవేశం చేసింది.

**డిసెంబర్ 9**

- ➤ క్రీ.శ.1946లో భారత రాజ్యాంగ సభ మొదటిసారి సమావేశమైంది.

**డిసెంబర్ 10**

- ➤ క్రీ.శ.1880లో ఆంధ్రాయూనివర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి సర్ కట్టమంచి రామలింగారెడ్డి జననం.
- ➤ క్రీ.శ.1948లో హిట్లర్ ఆత్మకథ మీన్‌కాంఫ్ రెండో భాగం విడుదలైంది. క్రీ.శ.1948లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ప్రపంచ మానవహక్కుల ప్రకటన వెలువరించింది.

**డిసెంబర్ 12**

- ➤ క్రీ.శ.1941లో రెండో ప్రపంచ యుద్ధం – హంగరీ, రొమేనియా అమెరికాపైనా... భారతదేశం (అప్పటికి మన దేశాన్ని పాలిస్తున్న బ్రిటన్) జపాన్‌పైనా యుద్ధం ప్రకటించాయి.
- ➤ క్రీ.శ. 1963లో బ్రిటన్ పాలన నుంచి కెన్యా స్వాతంత్ర్యం పొందింది.

**డిసెంబర్ 13**

- ➤ క్రీ.శ. 1642లో డచ్ నావికుడు అబెల్ టాస్మాన్ న్యూజిలాండును కనుగొన్నాడు.
- ➤ క్రీ.శ. 2001లో భారత పార్లమెంటుపై తీవ్రవాదుల ఆత్మాహుతి దాడి. భద్రతాదళాలు అప్రమత్తంగా వ్యవహరించి జరిపిన కాల్పుల్లో తీవ్రవాదులందరూ మరణించారు. దాడిజరిగిన సమయంలో సభలో 100 మందికి పైగా సభ్యులున్నారు.

### జయశాలి పిడి సుందర్రావు ముఖ్య ప్రసంగీకులుగా

## నేడు తెలియని నీకు రేపు తెలుసా!




విశాఖపట్నం, డిసెంబర్ 13,14 : బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక గురజాడ కళాక్షేత్రంలో 'నేడు తెలియని నీకు రేపు తెలుసా?' అన్న పేరున సభలు జరిగాయి. యూనివర్సిటీకి సంబంధించిన విద్యార్థులు, జయశాలి పిడి సుందర్రావు కుమారుడు డా. లాజరస్ ప్రసన్నబాబు, అల్లుడు డా. జాన్సన్ విక్టర్‌లు బోధించారు. ముఖ్య ప్రసంగాన్ని ఛాలెంజ్‌లతో కూడి విన్పించారు పిడి సుందర్రావు. గురజాడ కళాక్షేత్రం నిండిపోయింది. వచ్చినవారు జయశాలి బోధ, హావభావాలతో కూడిన ఛాలెంజ్‌లు చూచి ఆశ్చర్యపోయామని చెప్పుకున్నారు. క్రైస్తవులంటే ఆదివారం చర్చిలకెళ్లి దప్పుకొట్టుకొనేవారు కాదు.. దేవుని పిల్లలని, దేవుని మనసెరిగి సేవ చేయాల్సిన వారని జయశాలి ఘంటాపథంగా చెప్పారు.





★ లేఖనములనుగాని దేవుని శక్తినిగాని యెరుగక మీరు పొరబడుచున్నారు.

మన ప్రభువైన యేసుక్రీస్తు పలికిన పై మాటకు అక్షర సాక్ష్యమే ఈ శీర్షిక!

# ఏది సత్యము? ఏదసత్యము?!



నేడు క్రైస్తవ సమాజంలో బోధలు, సంఘాల్లో జరుగుతున్న సంఘటనల ఆధారంగా అందరూ గ్రహించే విధంగా ఈ శీర్షిక ఉండనుంది. ఈ శీర్షికలో సన్నివేశాలు, పాత్రలను గురించి మీరు ఇదివరలో చూచి లేక వినుండొచ్చు. లేదా ఇకముందైనా మీకు ఆ అనుభవం కలగొచ్చు. ఏదేమైనా సత్యాన్ని అనగా వాక్యాన్ని తెలియజేయుటయే దీని ముఖ్యోద్దేశం. ఇక చదవండి... ఆశ్చర్యపోకతప్పరన్నది నా నమ్మకం. - బ్రదర్ వై.యల్.రవిరాజు

## సత్యాన్వేషకులు !

డిసెంబరు నెల... చారిత్రాత్మక చర్చి కన్పడేసరికి సత్యాన్వేషకులు లోపలికి వెళ్ళారు. ఎందుకంటే ఆ చర్చి ఆవరణలో పెద్ద పెద్ద బ్యానర్లు కట్టి ఉన్నాయి. ఆ బ్యానర్లలో ముఖ్య ప్రసంగీకులని ప్రపంచవ్యాప్తంగా వాడబడుతున్న సువార్తికుడు వస్తున్నారని వ్రాయబడింది. ప్రపంచవ్యాప్తంగా వాడబడుతున్నారంటే దేవుని వాక్యం బాగా చెబుతారనే ఉద్దేశ్యంతో లోపలికి ప్రవేశించారు. చర్చంతా సందడి సందడిగా ఉంది. ఆ సందడికి కారణం ఏంటని అక్కడో వ్యక్తిని అడిగారు. చర్చి కట్టి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుందని అందుకే చాలా బాగా సెలబ్రేట్ చేస్తున్నారని, ప్రారంభించిన మొదట్లో ముగ్గురితో మొదలై నేటికి 3000 మందికి పైగా సంఘస్తులు పెరిగారని చెప్పాడా వ్యక్తి. 100 సంవత్సరాలంటే చాలా పురాతణమైనదని గ్రహించి మొదట్లో ముగ్గురితో ప్రారంభించిన చర్చి నేడు ఇంత వృద్ధి చెందిందంటే అది కేవలం దేవుని కృపయే అని ఎంతో సంతోషించారు. ఈలోగా చర్చి పెద్దలు స్టేజ్‌పై కూర్చున్నారు. సంఘస్తులందరూ నిశబ్ధం పాటించారు. సత్యాన్వేషకులు కూడా ఓ చివరి బెంచీని చూచుకొని కూర్చున్నారు.

సంఘపెద్దల్లో ఒకరు మైక్‌పుచ్చుకొని ప్రార్ధనతో సంఘ ఆరాధన మొదలుపెట్టారు. ప్రసంగీకుడు ఇంకా రాలేదు. పాటలు, ప్రార్ధనలు, పిల్లల నాటికలు మొదలైయ్యాయి. పిల్లలు వేసే నాటికలను చూచి సత్యాన్వేషకులు మురిసిపోయారు. ఇంతలో ప్రసంగీకుడు వచ్చాడు. ఆలస్యంగా వచ్చాడు కదా వాక్యానికి పిలుపునిస్తారనుకున్నారు సత్యాన్వేషకులు.కాని సంఘ చరిత్రను గూర్చి ఒకరు, సంఘానికి ఆర్ధికంగా సహకరించిన వారి పేర్లను చదివి ఇంకొకరు ఉన్న సమయాన్ని కూడా వృదా చేయుటలో పాలివారయారు. ఒకరి తరువాత ఒకరు గ్రీటింగ్స్ అని, కాంప్లిమెంట్స్ అని అందరిని మాట్లాడించారు. సత్యాన్వేషకులు ఓపిక కొద్దికొద్దిగా నశించుట మొదలైంది. ప్రసంగీకుడు మాత్రం తన ముఖంలో నవ్వు చెదరకుండా చాలా కవర్ చేసుకుంటున్నాడు. మధ్యాహ్నం ఒంటిగంటైంది. ఇంకా వాక్యానికి సమయం కేటాయించలేదు. వారి పనులన్ని ముగించుకొన్న తర్వాత ఒక సంఘపెద్ద మాట్లాడుతూ... మనం ముఖ్యమైన ఘట్టానికి వచ్చేసామని, వాక్యమందించుటకు సహోదరులు సిద్ధంగా ఉన్నారని ఆ ప్రసంగీకుని చేతికి మైక్ ఇచ్చాడు.


సమయం కొంచెమే ఉంది ఎక్కువగా చెప్పను. త్వరగానే ముగించేస్తానని ప్రసంగీకుడు అన్న మాటకు సత్యాన్వేషకులు బిత్తరపోయారు. ప్రసంగించుటకు అంత దూరంనుండి వచ్చి త్వరగా ముగించేస్తానంటాడేంటని తమలో తాము అనుకున్నారు. కొంతసేపు చర్చి గురించి, ఇంకొంత సంఘస్థుల గురించి, మరికొంత తన జీవితం గురించి ప్రసంగించాడు. ఇంతలో ప్రక్కనుండి సంఘపెద్ద చీటిలు పంపుతున్నాడు టైం అయిపోతుందని. అది గ్రహించిన సత్యాన్వేషకులు ఇక ఒక్క క్షణం కూడా ఆగకుండా దిగ్గున లేచారు. వారు లేచుట వల్ల స్టేజ్‌మీద ఉన్నవారితోపాటు సంఘస్తులందరూ వారివైపు విచిత్రంగా చూచారు. లేచి మౌనంగా ఉండటంతో ప్రసంగీకుడు ఎందుకు లేచారని అడిగాడు. అతి ముఖ్యమైన దేవుని వాక్యానికి ఇవ్వాల్సిన సమయాన్ని ఇతర విషయాలకు వాడుకొనుట చేస్తుంటే ఉండలేకపోతున్నామన్నారు.ఒక్కసారిగా సంఘములో ఉన్నవారందరూ ఆలోచనలో పడ్డారు. సత్యాన్వేషకులు చెప్పింది నిజమేనని గ్రహించి వారిని స్టేజి మీదకి పిలిచి అందరి తరపున క్షమించమని సంఘపెద్దలు కోరారు. ఇకముందు మా సంఘమంతా వాక్యానికే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తామని భరోసా ఇచ్చారు. నిజాన్ని నిర్భయంగా చెప్పినందుకు ప్రసంగీకుడు కూడా సంత్యాన్వేషకులను అభినందించారు. నిజంగా ఇలా జరిగితే ఎంత బావున్నో కదా! అన్పిస్తుందిగదా?!

**చదివిన సంఘటనలోవలే నేడు ఎన్నో సంఘాల్లో వాక్యానికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యతను ఇతరేతర విషయాలకు ఇచ్చుట మనం చూస్తున్నదే. నిజాన్ని నిర్భయంగా చెప్పుటలో సత్యాన్వేషకులవలే జీవించాలి. అందుకు దేవుడే మనకు తోడు. ఈ శీర్షికపై మీ అభిప్రాయాలు, సూచనలు తెలపండి. అలాగే ఇటువంటి సంఘటనలు మీ దృష్టికి వస్తే మాకు తెలిపేందుకు సంకోచించకండి. అలాగే సత్యానికి సంబంధించిన పై విషయాల వంటివి మీకు తెలిస్తే మాకు వ్రాయుట మరువకండి. దాన్ని మీ ఫొటో, పేరుతోనే ప్రచురించగలం.**

**'లోకం' ఇక్కడ స్థలాల్ని కొనమంటుంది. అందుకై చచ్చేదాక పరుగులు పెట్టిస్తుంది. అదే 'పరలోకం' అయితే ఉచితంగా ఇస్తానంటుంది. మీ ఆలోచనలెటువైపు..? - బ్రదర్ వైకెయార్**

## అభినందనలు!

### అనకాపల్లి బాప్టిస్ట్ సంఘం వేదికగా జరిగిన బ్రదర్ విజయ్‌కుమార్ వివాహం



నూతన దంపతులు బ్రదర్ విజయ్ కుమార్, సిస్టర్ రమ్య



వేదికపై నూతన దంపతులతో బ్రదర్ ఎడ్వర్డ్ విలియమ్స్ (బెంగళూరు), రెవ. ఆర్. జాన్‌పాల్ (కల్వరి టెంపుల్, హైద్రాబాద్), రెవ. డా. సరోజిని దేవదాస్ దంపతులు మరియు బాప్టిస్ట్ సంఘనాయకులు టి.డి.యస్. కుమార్ తదితరులు.




***డిసెంబర్ 5, అనకాపల్లి :*** బ్రదర్ జి.విజయకుమార్ హైద్రాబాద్ 'కల్వరి టెంపుల్' మెంబరు. అంతకుముందే నా కుటుంబానికి పరిచయస్థులు. విశాఖ పరిసర ప్రాంతాల్లో మ్యూజిక్ టీం నడిపేవారు విజయ్‌కుమార్ బ్రదర్స్. ఆయన పెళ్లి వారు స్థానికంగా ఉండే అనకాపల్లి బాప్టిస్ట్ చర్చిలో జరిపి తానెప్పటికీ ఇక్కడివాడన్నది గుర్తుచేసినట్లుందని కాపర్లెందరో భావించారు. పెద్దలు, యవ్వనస్థులు, ప్రముఖులు విజయ్‌కుమార్ వివాహానికిహాజరై ఆశీర్వదించారు.ముఖ్య ప్రసంగానికి బెంగుళూర్లో ఉంటున్న 'నిరీక్షణ' టివి స్పీకర్ బ్రదర్ ఎడ్వర్డ్ విలియమ్స్ వచ్చారు బ్రదర్ పి. సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'కల్వరి టెంపుల్' పెద్దలైన రెవ. జాన్‌పాల్ వివాహకర్తగా వచ్చారు. వధూవరులు తమ భావిజీవితంలో ఓ మంచి సాక్ష్యం కలిగిన కుటుంబంగా ఉండాలని ప్రార్ధించారెందరో. అలాగే నూతన దంపతులైన బ్రదర్ విజయ్ రమ్యలకు 'క్రైస్తవనాడు' కుటుంబం అభినందనలు తెలుపుతోంది.

# న్యూస్ పేపరు.. ఈ-మెయిల్లో చదివేదేకారాదు!

న్యూస్ పేపరు.. ప్రింట్ మీడియా. పాఠకుల ఇంటికెళ్లేది. వారితో బాటు ఎంత దూరమైనా పయణించేది. అలాగే పక్షపత్రికంటే ప్రతి 15 రోజులకోసారి పాఠకులకు చేరేది. 'క్రైస్తవనాడు' తొలినాళ్ల నుంచీ అనగా క్రీ.శ.2006 నుంచి 8 పేజీలతో పాఠకులకు ఆ విధంగానే చేరువైంది. ప్రత్యేక సంచిక పేరిట అధిక పేజీలతో అనేకసార్లు పాఠకులను ఆధ్యాత్మిక మర్మాలతో బలపరచింది. ప్రతి 15 రోజులకోసారి 8పేజీల చొప్పున రిలీజై పాఠకుల మన్ననపొందింది. అలా ప్రతి సం॥ పేజీల్లో లెక్క తక్కువ కారాదన్న తపన కన్పరిచింది. గత కొన్నేళ్లుగా ఏయేటి కాయేడు చివర పేపర్లో ఆ సంవత్సరానికి సంబంధించిన ముందర పేజీలను ప్రచురించి తన నిబద్ధతను నిజాయితీని చాటింది. అలా ప్రచురించుటతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందన్న పాఠకులైన మీ అభిప్రాయాలే మాకోబలం. 'క్రైస్తవనాడు' ఈ. మెయిళ్లోనే చదివే పేపరు కాదు. మీ చేతిలో ఉంటూ మిమ్మల్ని చదివించేది. (పాఠకులు కోరితేనే వారికి మెయిల్ చేస్తాం.) పేపరు నమూనా ఈ. మెయిల్ చేస్తూ అదే పేపరన్న భ్రమలో పాఠకులను మోసం చేయదు. అట్టి మోసాలు 'క్రైస్తవనాడు'కు తెలియవు. క్రైస్తవులు అట్టి మోసాలకు పాల్పడరు. అడిగిన ప్రతి వారికి పేపరు పోస్ట్‌లో పంపుతున్నాం. అనివార్య కారణాల వల్ల ఒక్కోసారి ఆలస్యమైనా తప్పక అందే పేపరు 'క్రైస్తవనాడు' అన్న మీ సాక్ష్యాలేచాలు మా నిబద్ధతకు. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఇకపై కూడా మమ్మల్ని మీరంతా ఇలానే ఆదరించాలని కోరుతూ.. మీ కోసం మా అనుదిన 'కుటుంబ ప్రార్ధన'లో గుర్తుచేసు కుంటున్నామని తెలియజేస్తున్నాం. ఇందుకు మాకు దేవుడే సాక్షి. **'యధార్ధవంతులను ఆయన వర్ధిల్లజేయును'** - ఆమెన్. 'మా కొరకును ప్రార్ధించుడి'- ఆమెన్(అలాగున జరుగుగాక).

గమనిక : క్రీ.శ. 2013 ప్రత్యేక క్యాలెండర్లు చేయుటవల్ల డిసెంబర్ రెండో పేపరు (16-31) చేయలేకపోయాం. అందుకు ప్రతిగా (1-15) పేపర్లో ఓ నాలుగు పేజీలు ఎక్కువిచ్చాం. అంతేకాక ప్రత్యేక కానుకగా పాఠకులకు క్రీ.శ.2013 క్యాలండర్లు **'ఉచితంగా'** ఇస్తున్నాం. 'క్రైస్తవనాడు'ను పాఠకులు మరింత ఆదరిస్తారని, మరింత విస్తరించేట్లు ప్రార్ధిస్తారని నమ్ముతూ...ప్రేమతో మీ ఎడిటర్

# మధుమేహంతో గుండెకు ముప్పు!

సాధారణ వ్యక్తులతో పోల్చితే మధుమేహంతో బాధపడుతున్న వారు 48శాతం ఎక్కువగా గుండెపోటుకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ మేరకు బ్రిటన్‌లోని నేషనల్ డయాబెటిస్ ఆడిట్ వెల్లడించింది. మధుమేహంతో బాధపడుతున్న వారికి 65శాతం గుండె సమస్యలు, 48శాతం గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ అధ్యయన వివరాలను 'డెయిలీ మెయిల్' వెల్లడించింది. మధుమేహంతో బాధపడుతున్న వారు నిత్యం రక్తపోటు, రక్తంలో గ్లూకోజ్, కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకొంటూ ఉండాలని వైద్యనిపుణులు సూచించారు.

# ఇంటియొద్ద స్టార్ పెడితే తప్పా?!

క్రైస్తవుల ఇండ్లయొద్ద ప్రతియేటా డిసెంబర్ నెలలో 'స్టార్'లను పెడుతుంటారు. కొన్ని డినామినేషన్లవారు పెట్టరు. దీనిపై క్రైస్తవుల్లో అనేక తర్జనభర్జనలున్నాయి. ఒకరు పెట్టొచ్చంటారు. మరొకరు కూడదంటారు. దీనిపై 'క్రైస్తవనాడు' ఓ వివరణ ఇవ్వాలని గతారేండ్లుగా ఎందరో కోరారు. అదిప్పటికి కుదిరింది. ఈ వివరణను గూర్చి అందరూ ఆలోచించాలని కోరుతున్నాం. ఇక వివరణలోకెళ్దామా మరి!

**'స్టార్' పెట్టొచ్చు లేక పెట్టకూడదన్న వారు వీటిని గురించి ఆలోచించాలి :**

'స్టార్' ఇంటియొద్ద అలంకరించుటవల్ల.. ఆ ఇంట్లోనున్న వారు క్రైస్తవులని ఇతరులకు తెలుస్తుందనుటలో సందేహమక్కర్లేదు.

క్రైస్తవులని ఇతరులకు తెలిపితే సరిపోతుందా? చాలదు కదా! అందుకు తగ్గ జీవన విధానం ఇతరులకు స్పష్టంగా కనబర్చగలగాలి.

క్రియల ద్వారా క్రైస్తవ జీవన విధానాలు జనాల్లో చర్చించబడాలి.

మనం క్రీస్తువారమని, అందువల్లే మన జీవన విధానాలు ప్రత్యేకంగా ఉంటాయన్న సాక్ష్యాలు మనకోసం ఇతరులివ్వగలగాలి. అపుడే 'స్టార్' పెట్టుకొంటే దానికో అర్థముంటుంది. లేకుంటే వేషధారులే గాని క్రైస్తవులు కాలేరు.

మనలో కొందరు 'స్టార్' పెట్టుట అనవసరమని, క్రియలు చాలని వాదనలు చేస్తుంటారు.

అలాంటి వారిలో కొందరికి ఆయా ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా వారుంటున్నా... గుర్తింపే ఉండదు. సాటి క్రైస్తవులకే సాయం చేసేందుకు 'చేతులు' రావు. తమకోసం చేసిన వారికీ తగినంత ఇచ్చేందుకు మనసొప్పదు. మాటలు మాత్రం గొప్పగా చెబుతుంటారు. అట్టివారు 'స్టార్' పెట్టొచ్చా పెట్టకూడదా అన్న వాదన చేయుటకే అనర్హులు. ఇక క్రైస్తవులుగా ఎలా గుర్తించబడతారు? మన క్రియలు చాలు ఆ ప్రాంతంలో మనల్ని క్రైస్తవులుగా గుర్తించుటకు అన్న పెద్ద మాటలు అట్టివారు పలుకుట చూస్తే జుగుప్స కలుగుతుంటుంది. క్రైస్తవులంటే లోకానికి పరిచారకులు. తమకున్నదాంట్లోనే అందరికీ సహాయపడేవారు. కుటుంబాలతో పిల్లలు, వారి పిల్లలతో ఉంటూ సమాజాన్ని ఉత్తేజ పరచేవారు. అలా ఉండుట దైవాశీర్వాదకులకే లభిస్తుంది. అందు తన మన బేధం దేవునికి లేదు. పిల్లలు, వారి పిల్లలు చెట్టుకొకరు, పుట్టకొకరుగా విడిపోయి తాము ఒంటరిగా ఉంటూ నిర్వీర్య జీవితం గడిపేవారి జీవితాలెంతో దుర్భరాలు. దేవుని కుటుంబాలు అలా ఉండవు, ఉండరాదు. ఇది బైబిలు పండితుల మాట. దేవుని మనస్సెరిగిన వారి సాక్ష్యం. ఇప్పుడాలోచించండి. ఎవరికుటుంబాలెలా ఉన్నాయో! సరైన గుర్తింపులేని కుటుంబాలుగా ఉంటూ దేవుని వారమని చెప్పుకొనుట మోసకరం, దౌర్భాగ్యం. అది భ్రమలో బ్రతుకుట. అట్టివారు భ్రమపరచు ఆత్మకు దాసులు. అలా ఉన్నవారు ఇకపైనైనా దైవాత్మకు దాసులై విలసిల్లాలి. అందుకు తమకున్న సమయాన్ని, ధనాన్ని దేవుని మాటల ప్రకారం లోకక్షేమం కొరకు ఉపయోగించాలి. తద్వారా దేవుని సేవలో మమేకులవాలి.

పనికిమాలిన ఆచార వ్యవహారాలు పాటిస్తూ, తర్జనభర్జనలు చేస్తూ, క్రైస్తవులని మనల్ని సుళువుగా లోకానికి తెలియపరచే 'స్టార్' పెట్టుటను గూర్చిన వాదోపవాదాలు మానాలి. లోకానికి క్రైస్తవుల సంఖ్య తెలుపుటకైనా 'స్టార్' ఉపయోగపడుతుందన్నది గమనార్హం. అంతెందుకు మన ప్రాంతంలోనే 'స్టార్'ను బట్టి సాటి క్రైస్తవులను కొత్తగా పరిచయం చేసుకున్న క్రైస్తవులెందరో ఉంటారు. అందు మనమూ ఉండొచ్చు ఏమంటారు? ఆ విధంగానైన మన పరిచయాలు జరుగుతాయి, పెరుగుతాయి. తద్వారా వాక్య చర్చలు జరుగుతాయి. ఆశీర్వాదాలను కుమ్మరిస్తాయి. అందరూ కూడి పరిచర్యలు విస్తరించేందుకు అవకాశాలు పెరుగుతాయి.

అనేకులు క్రిస్మస్ అంటూ క్రొవ్వొత్తులు వెలిగించుటకు ఇష్టపడుతున్నారేగాని, తామే ఓ క్రొవ్వొత్తిలా లోకం కోసం వెలిగి కరిగిపోవాలన్నది ఎరుగుకపోవుట కడుశోచనీయం. అది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. అలాగే ఓ నెల 'స్టార్' అలంకరించుకొనుట కంటే సంవత్సరం పొడుగునా కనీసం మనమున్న ప్రాంతానికైనా మనమే ఓ నక్షత్రంలా ప్రకాశించి కొందరి జీవితాల్లోనైనా వెలుగు నింపాలి. తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడును మన రక్షకుడైన యేసుక్రీస్తు మన నుంచి కోరేదదే సుమా! అవునో కాదో మీరాలోచించాలని కోరుతూ... మరింత సంపూర్ణంగా వివరణ కావాలంటే దీనిపై మీ ప్రశ్నలు సంధించండి. లేఖనాల సారాంశమే ఈ వివరణ 'దేవునికి స్తోత్రము'.

- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

# రోదన - ఆవేదన

**ఎల్.వి. ప్రసాదరావు**



అక్కసు గ్రక్కిన హేరోదు
కర్కశంగా కరవాలంతో
చిన్నారుల శిరచ్ఛేదనం చేయ
రామాలో అంగలార్పు
బేత్లేహేంలో రోదన ధ్వని

అల్లాడుతున్నారు - అమ్మా నాన్నలు
తల్లడిల్లారు - ఆప్తులు, బంధువులు
అశ్రునయనాలతో వీడ్కోలు

యూదుల రాజట
హేరోదు ప్రత్యర్థట
పతనమైనాడు
కరవాలకాటుతో
క్షతగాత్రులలో యేసు ఒకడు
ఎదురు లేదిక - హేరోదు పాలనకు
బెదిరనోయి - భువిలో నెవరికి
అహ్ హో హో.....

యేసు ఊరు మారాడని
వేరే దారిలో ఐగుప్తు జేరాడని
గ్రహ్యం గాని గంభీరుడు
ద్రోహం చేసిన హేరోదు

మాపుత్ర రత్నాలు - యేసుకై
ప్రధమ హత సాక్షులని
ప్రభువు నెరిగిన వారు సంతసించ

చెరపుకురా చెడెదవనట్లు
బిడ్డల హత్యకు పాల్పడ్డ
హేరోదు బిడ్డపై
ప్రకృతే కక్ష సాధించింది.
సుకుమార్తెను - హతం చేసింది.

**లోకోక్తి : అందం అనేది కేవలం ఎదుటివాడి దృష్టిని మాత్రమే ఆకర్షిస్తుంది. కానీ మంచి గుణం అనేది లక్షలాది హృదయాలను జయించగలుగుతుంది.**

# క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవం!



***డిసెంబర్ 5, రాజమండ్రి :*** స్థానిక 'ఆనంద్ రీజెన్సీ హోటల్'లో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవ వేడుకలతోబాటు సెమి క్రిస్మస్ జరిగింది. ముఖ్య అతిథిగా రెవ.డా. కొమనాపల్లి ప్రతాప్‌సిన్హా (ఎ.పి. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు), ప్రసంగీకులుగా రెవ.డా.యన్. షారోన్ కుమార్ (గవర్నింగ్ బాడీ మెంబర్, బైబిల్ మిషన్) ఆహ్వానింపబడ్డారు. కార్యక్రమాన్ని 'హోలీ స్పిరిట్' పత్రికా సంపాదకులు ఎం. విద్యాసాగర్ నిర్వహణలో జరిగింది. పెద్దలకు సిఎఇ తరఫున సన్మానాలు జరిగాయి. అలాగే పాల్గొన్న పెద్దలు కూడా ఎడిటర్స్‌ను సన్మానించారు. చిరంజీవి నృత్యం ఆహూతులందర్నీ అలరించింది. చిన్నారిని అందరూ ఆశీర్వదించారు. ఎడిటర్స్‌కున్న సాధకబాధకాలు తమకు తెల్సునని తగు విధంగా తమ సహాయసహకారాలు అందిస్తామని పాల్గొన్న క్రైస్తవనాయకులు భరోసానిచ్చారు. అందుకు తగ్గట్టే ఎడిటర్లూ స్పందించారు.

**చిన్నారి పి. పుష్పా ఇవాంజిలిన్ నృత్యాన్ని తిలకిస్తున్న వేదికపైనున్న తూ.గో. జిల్లా ప్రముఖ క్రైస్తవ నాయకులతో సి.ఇ.ఎ వైస్ ప్రెసిడెంట్ డా. డి.జె. మోహన్‌కుమార్, రెవ.తాతా విక్టర్, రెవ.డా. షారోన్‌కుమార్, రెవ.డా. కొమ్మనాపల్లి ప్రతాప్ సిన్హా, రెవ. జుహాని హాలోనెన్, రెవ. డా. టి. మోజెస్, రెవ. డా. ఎం. విజయసారథి, రెవ. గిద్యోను, రెవ.బి. రాజు**




బి. సుధీర్ బాబు (ప్రెసిడెంట్), డా. డి.బి. మోహన్‌కుమార్ (వైస్ ప్రెసిడెంట్), బ్రదర్ పి.జె. ఇజ్రాయేల్ రాజు (సెక్రటరీ) బ్రదర్ టి. ప్రసన్న కుమార్ (జాయింట్ సెక్రటరీ), మరియు బ్రదర్ జి. నాగేశ్వరరావు, యం. విద్యాసాగర్ (ప్రోగ్రాం కన్వీనర్), బ్రదర్ కె.కె.రాజు (క్రిస్టియన్ డైరెక్టరీ), బ్రదర్ వై.కనకరాజు (క్రైస్తవనాడు). కొందరు ఎడిటర్లు అనివార్య కారణాలవల్ల హాజరుకాలేకపోయారు. వారికి బదులు ప్రతినిధిలను పంపారు.

# సీ.బి.ఎమ్. ఉజ్జీవ సభలు



సభల్లో ప్రసంగిస్తున్న రెవ.డా. జోసఫ్ కిషోర్



12-6-2012న ప్రభువునందు నిద్రించిన బాప్టిస్ట్ సంఘనాయకులు రెవ. వి. శర్మ





రెవ. వి. విజయకుమార్



విదేశీ మిషనరీలు



సంఘ పెద్దలు

**నవంబర్ 24, బొబ్బిలి :** స్థానిక బాప్టిస్ట్ చర్చిలో సిబియం ఉజ్జీవ సభలు జరిగాయి. స్థానిక క్రైస్తవ నాయకులు రెవ. వి. విజయకుమార్ కుటుంబీకుల నిర్వాహణలో సంఘస్థులు పర్యవేక్షించారు. డా. జోసఫ్ కిశోర్, విదేశీ మిషనరీలు ప్రసంగించారు. ప్రతి యేటా సభలు, సంఘ ప్రతిష్టలు, సువార్తలు తదితర కార్యక్రమాలు జరుపుటలో రెవ. వి. విజయకుమార్ దంపతులు ముందుంటారని సంఘస్థులు చెబుతారు. అది వారికి వారి తండ్రి నుంచి సంక్రమించిందనీ సాక్ష్యమిస్తుంటారు. రెవ. వి. విజయకుమార్ తండ్రి రెవ. వి. శర్మ క్రైస్తవ నాయకులుగా ఉత్తరాంధ్రలో బాప్టిస్ట్ వారందరికీ సుపరిచితులే! 'పెద్దాయన' అని ఆయన్ని అందరూ గౌరవిస్తారు. ఈ యేట సభలు నిర్వహించే నాటికి ఆయన లేరు. మొన్న జూన్ 12 నే ప్రభువునందు నిద్రించారు. ఈ సంగతి 'క్రైస్తవనాడు'కు కాస్త ఆలస్యంగా తెలిసింది. రెవ. శర్మ, ఐరిష్ దంపతుల సేవ అనిర్వచనీయమైందని ఆ ప్రాంతీయులు అంటారు. స్కూలు, హాస్టలు సదుపాయాలతో వారు బొబ్బిలి పరిసర ప్రాంతీయులకు ఎన్నో రకాలుగా సేవలందించారని చెబుతారు. ఆ దంపతుల స్థాపన నిర్వహణతో మొదలైన సేవ నేటికీ స్థితికి చేరింది. రెవ.శర్మ పెద్ద కుమారులైన రెవ. సుకుమార్ విజయ నగరం పరిసర ప్రాంతాల్లో సేవ చేస్తుంటారు. ఆయన



'క్రైస్తవనాడు' పాఠకులకు పరిచయస్థులే! ఆ దంపతుల రెండో కుమారులైన రెవ.వి. విజయకుమార్ దంపతులు సేవలో బొబ్బిలి పరిసర ప్రాంతీయుల మన్ననలను చూరగొన్నవారే. రెవ.వి. విజయ కుమార్ దంపతుల కుమారుల్లో ఓ కుమారుడు డాక్టరుగా పరిసర ప్రాంతీయులకు సేవలంది స్తుంటారు. యవ్వనస్థుడైనా సేవలో ఎంతో ఓర్పు నేర్పు కలిగుంటారని ఆ కుమారుని గురించి సాక్షమిస్తుంటారు ఆ ప్రాంతీయులు.రాబోవు రోజుల్లో రెవ. వి.విజయకుమార్ తమ తండ్రియైన రెవ. శర్మ తల్లియైన ఐరిష్‌ల సేవాభారాన్ని మరింత మోస్తూ సేవను మరింత విస్తరింపజేయాలన్న ఆకాంక్షను ఆ ప్రాంతీయులు వెలిబుచ్చుతున్నారు. తండ్రులసేవ కుమారుల్లోను, కుమారుల సేవ వారి బిడ్డల్లోను పారుట బొబ్బిలిలోనూ చూడగలుగుటనుబట్టి స్థానిక క్రైస్తవులు సంతోషం వ్యక్తపరుస్తుంటారు. వీరి పరచర్యలు, బొబ్బిలిలో క్రైస్తవ సంఘచరిత్ర తరచి చూస్తుంటే అనేక నూతనాంశాలు, ఆశ్చర్యకర సంగతులు బయల్పడతాయన్నది నిర్వివాదం. ఇది స్థానిక నాయకులు, క్రైస్తవ పెద్దల సాక్ష్యం. నాటి సభల్లో రెండోరోజు రెవ.వి. విజయకుమార్ ప్రార్ధనానంతరం వాక్యబోధ బలంగా ఓ పాఠంలాసాగింది.

**దేవుని రాజ్యం స్థాపించబడింది : డా. జోసఫ్ కిశోర్.**

బాప్టిస్ట్ సంఘంలో తన బోధలో దేవుని రాజ్యం స్థాపించబడిందన్నారు డా.జోసఫ్ కిశోర్. ఇది అనేకుల్ని ఆశ్చర్యపరచింది. ఇదిచదివిన తర్వాత మరెంతమందిని ఆశ్చర్యపరుస్తుందో వేచి చూడాల్సిందే. అందుక్కారణం...? దేవుని రాజ్యం ఇంకా స్థాపింపబడలేదన్నది అనేకుల బోధ. అది తప్పు బోధన్నారు డా. జోసఫ్ కిశోర్. అలా బోధించినవారికి బైబిల్లో పట్టులేదనే చెప్పారు. ఇందుకు సంబంధించిన అనేక విషయాలలో 'క్రైస్తవనాడు' ఓ సంపూర్ణ వివరణివ్వ సంకల్పించింది. అది వాక్యాసక్తి పరులకు పాఠ్యాంశంగా మారుతుందనుట నిర్వివాదం. రాబోయే 'క్రైస్తవనాడు'ల్లో ఇస్తాం. తప్పక చదవండి, మా కొరకు పాఠకులను ప్రార్థించాలని కోరుతున్నాం. అంతకు ముందే మా అనుదిన కుటుంబ ప్రార్థనల్లో మీ కొరకును ప్రార్థిస్తున్నామని సవినయంగా తెలపుతున్నాం.

## పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ ఆధ్వర్యంలో పరిశుద్ధ పండుగలు



***ఆరిలోవ, విశాఖ 12 :*** స్థానిక బిఆర్టీఎస్ రోడ్డు ప్రక్కన తాత్కాలికంగా చర్చి నడుపుతున్న దగ్గరే పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ 'పరిశుద్ధ పండుగలు' డిసెంబర్ 10,11,12 తేదీల్లో జరిపారు. రాజకీయనాయకులు ఆహ్వానింపబడి గ్రీటింగ్స్ చెప్పారు. ముఖ్య ప్రసంగానికి సాధు యోహాను (గుంటూరు), రెవ.డా. కోనేరు ప్రభుప్రసాద్ (హైద్రాబాద్)లు వస్తారని పాంప్లెట్లు ముద్రించారు. 12వ తేదీన సాధు యోహాను ప్రసంగిస్తూ తన సాక్ష్యాన్ని కొంత పంచుకున్నారు. స్థానికంగా సేవ చేస్తున్న కొందరు కాపర్లు వేదికనలంకరించారు.

ఆరాధన స్థలానికి సంబంధించి స్థానికంగా వివాదాలున్నాయి. కార్పోరేషను వారు తీసివేయమంటున్నారు. రాజకీయ నాయకుల లోపాయికారి మద్దతువల్ల ఆరాధన స్థలం నిర్మించబడిన షెడ్డును పాస్టర్ గుంటి అరుణ్‌పాల్ కాపాడుకొస్తున్నారని ఆ ప్రాంతంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఎవరి వాదనలు ఎలా ఉన్నాయి,తుదకు ఏమవనుందన్నది జనవరి 'క్రైస్తవనాడు'లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.

**క్విట్ ఇండియా...**(6వ పేజీ తరువాయి....)

అదే పట్టణానికి చెందిన జిల్లా బోర్డు సభ్యుడైన పిడకాల ఇశ్రాయేలు ఈ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించాడు. మిండి పరదేశి భీమవరంలోని రెవెన్యూ డివిజనల్ ఆఫీసుపై దాడిచేసి 17-8-1942న ఆకివీడు రైల్వేస్టేషనుపై దాడిచేసి నష్టపరిచాడని, పోస్టాఫీసుపై దాడిచేసి స్టాంపులు, ధనము దోచుకున్నవారిలో ఒకడని P.W.D. ఆఫీసు, పోలీస్ స్టేషన్‌లలో రికార్డులను ధ్వంసం చేసినవారిలో కీలకపాత్ర వహించాడనే అభియోగంపై శిక్షననుభవించాడు.

అనంతపురానికి చెందిన ప్రభాకర్ (జోసఫ్) విదేశీవస్త్ర బహిష్కరణోద్యమంలో ప్రముఖపాత్ర వహించాడని, ప్రభుత్వ దమననీతికి నిరసనగా హర్తాళ్‌లు, సమ్మెలు చేసాడని వెల్లూరు జైలుకి పంపబడ్డాడు. చిత్తూరుకు చెందిన జాన్ విన్సెంట్ నెల్సన్, గుంటూరుకు చెందిన మార్పు యోహానులకు ఈ ఉద్యమకారణంగా అల్లిపురం జైలులో శిక్షపడింది. కృష్ణ జిల్లాకు చెందిన బూసి ఆదాము కూడా లాఠీ దెబ్బలకు గురి చేయబడ్డాడు.

క్విట్ ఇండియా ఉద్యమంలో తీవ్రంగా పాల్గొన్న ఓబులేసప్ప, ఆమోసులు మాతృదేశంకై అమరజీవులైనారు. భారత స్వాతంత్ర్య యజ్ఞంలో ఆంధ్ర క్రైస్తవులనేకులు సమిధలైనారు. జాతీయ విమోచనోద్యమంలో పాల్గొని, చరిత్ర పుటలలో వెలుగు చూడని ఆంధ్ర క్రైస్తవ యోధులనేకులు సమయ మాసన్నమైనప్పుడు స్వాతంత్ర సంగ్రామంలో ప్రథమ శ్రేణిలో నిలిచి పోరాడి తమ జాతీయ భావాన్ని దేశభక్తిని చాటారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించుట అంటే జాతీయ రాహిత్యం కాదని ఋజువు చేశారు. వాస్తవానికి క్రైస్తవమతం భారతీయుల రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది. దేశభక్తిలోను, త్యాగాలలోను క్రైస్తవులు ఇతర మతస్థులకు తీసిపోరని నిరూపించింది.

# AP THEOLOGICAL UNIVERSITY

GAJUWAKA, VISAKHAPATNAM - 26. PH : 0891 - 6450003, 9666444222

## ఎ.పి. థియోలాజికల్ యూనివర్సిటీ..!

### విశేషాలు... విన్నవి.. చెప్పుకొంటున్నవి !





విశాఖ గాజువాకలో గల 'ఎ.పి. థియోలా జికల్ యూనివర్సిటీ' 1997లో స్థాపించబడింది. రెవ.పోల్తపల్లి విలాస్ కుమార్ ప్రారంభించారు. ఈయన ప్రొ.పి. శామ్‌కుమార్ తండ్రి. ప్రారంభించే టప్పుడున్న విద్యార్థులు కేవలం 12 మందే! రెవ. పోల్తపల్లి విలాస్ కుమార్, జయమని దంపతులెంతో ప్రార్థనా పూర్వకంగా నాడు వేసిన విత్తనం నేడో చెట్టులా మారిందని అందు చదివిన వారు సాక్ష్యమిస్తుంటారు. అంతలా అభివృద్ధి గాంచుటకు ప్రొ.శామ్‌కుమార్, ఎస్తేరు శామ్ దంపతుల కృషే కారణ మంటుంటారు. ప్రొ. శామ్ కుమార్ తలిదండ్రులు 'లోక' పాఠాలు నేర్పే టీచర్లుగా ఉద్యోగంచేసి రిటైరయ్యారు. తదనంతరం 'పరలోక' పాఠాలు నేర్పే విద్యాలయం నడపాలన్న వారి కాంక్షే నేడు మనకు ఎపి థియోలాజికల్ యూనివర్సిటీ రూపాన కన్పడుతుందని అంటుంటారు. నేడు రెవ. పి.విలాస్ కుమార్ మన మధ్య లేకున్నా ఆయన దర్శనం యూనివర్సిటీ రూపాన అందరికీ కన్పడుతుందని వినుటే ఓ భాగ్యమన్న భావన ప్రొ. శామ్ కుమార్ దంపతులు కలిగున్నారు. ఇది వారి సాక్ష్యాల్లో విన్పడుతుంటుంది. తావేస్థితిలో నుంచి వచ్చామోనన్నది మరువలేమంటారు ప్రొ. శామ్ కుమార్ దంపతులు. అందునుబట్టి దేవునికి స్తోత్రములు చెబుతామంటారు. అలాగే వారిద్దరి పిల్లలు జాక్, జాయ్‌ల భావిజీవితాలు ఉండాలని ఆశ కలిగున్నామంటుంటారు. ప్రార్థించమని చెబుతుంటారు.

ఇప్పటివరకు ఈ యూనవర్సిటీ ద్వారా ప్రముఖులెందరో రెవరెండ్లు, డాక్టరేట్లు, బిషప్‌లుగా సంఘంలో ఉన్నారు. అందు రెవ.డా. వి. రంగరాజు (టివి స్పీకర్); డా. ప్రభుదాస్, సామర్లకోట; డా. మధుబాబు, కాకినాడ; డా. థియోఫ్లస్, విజయనగరం; డా. డియస్‌వియస్ కుమార్, శ్రీకాకుళం;లు ఉన్నారు. వీరేగాక, విశాఖలోగల బిషప్ డా.కె.జాన్‌పీటర్ మరియు దూరదర్శన్ డైరెక్టర్ డా. పట్నాల సుధాకర్ లాంటి వారూ ఉన్నారు. ఇంకా.. ఇంకా... మరెందరో ప్రముఖులన్పించుకుంటున్న వారూగలరని చెబుతుంటారు.

యూనివర్సిటి మొదట్లో ప్రతి సాయంకాలం క్లాసులుగా నడిచేది. అంచెలంచెలుగా దూర ప్రాంతీయుల సౌలభ్యం కొరకు 'కరస్పాండెంట్ కోర్సు' ప్రవేశపెట్టారు. దూరప్రాంతీయులకు నెలకోరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్లాసులు జరిగేవి. వారికి భోజన వసతి నిర్వాహకులే ఏర్పాటు చేసేవారు. అలాగే విద్యార్థుల నుంచి రిటైర్డ్ అయిన వారి వరకు అందరికీ బైబిల్లో తర్ఫీదు నిచ్చేందుకు అధిక ప్రాముఖ్యత కన్పర్చేది యూనివర్సిటీ. ప్రొ.శామ్ కుమార్ 'వాక్యాన్వేషణ' పేరిట టి.వి.ల్లో కూడా బోధిస్తున్నారు. నేటికి శ్రమల్లోనున్నా విద్యనేర్పుటలో తమకు ఆ శ్రమలు గుర్తుకు రావని ప్రొ. శామ్ కుమార్ దంపతులు చెబుతుంటారని ఆ ప్రాంత కాపర్లు చెబుతుంటారు.


**ఈ మధ్యే జరిగిన యూనివర్సిటీ కాన్వొకేషన్‌లో 'డిగ్రీలు' పొందినవారి చిత్రాల్లో కొన్ని....**





**ప్రొ. శామ్ కుమార్ ఎల్లప్పుడూ ఇలా అంటుంటారట..!**

ఓ సేవకుని బలపరిస్తే 100 మంది విశ్వాసులను బలపర్చినట్లే! అందువల్లే సేవకుల్ని బలపర్చండని పిలుపు నిస్తుంటారని ఆయన్నెరిగిన వారు సాక్ష్యమిస్తారు. రాబోవు రోజుల్లో యూనివర్సిటీ మరెన్ని పోకడలకు పోనుందో చూడాల్సిందే!



ప్రొ.పి. శామ్ కుమార్





Advt.

## దేవుడు ఖాళీ.! సాతాను బిజీ బిజీ..!

కోర్కెలు తీర్చుటలో... దేవుడు 90% ఖాళీయే..! అదే సాతానైతే నూటికి నూరు శాతం బిజీ బిజీ..! అందుక్కారణం? లోకంతోబాటు దేవుని ఎరిగామని చెప్పుకుంటున్న క్రైస్తవుల్లోను అనేకులు కోరే కొర్కెలు సాతానుకు సంబంధించినవే. ప్రియ పాఠకులూ! మన కోర్కెలు దేవుడిచ్చేవిగా ఉండేట్లు చూచుకుందాం. అందుకు ప్రతీదినం ప్రార్థించి బైబిల్ చదువుట, ధ్యానించుట, గ్రహించుట, ఆచరించుట తప్పనిసరి. ఆ శక్తిని పొందేందుకు దేవుని ప్రార్థించుట మన బ్రతుకులో ఓ భాగమవాలి.

– ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు.

## సీయోను ఉజ్జీవ సభలు




*నవంబర్ 25*

*అడ్డురోడ్డు, నర్సీపట్నం*

స్థానిక దార్లపూడి గ్రామంలో 'సియోను ఉజ్జీవ సభలు' మూడు రోజులపాటు జరిగాయి. స్థానిక కాపరి రెవ. శ్రీనివాస్, సంఘస్తులు పర్యవేక్షణ నిర్వహణ బాధ్యతలు చూచుకొన్నారు. రెండోరోజు ప్రసంగానికి స్థానికంగా అడ్డురోడ్డులో పరిచర్య చేస్తున్న డా.బి.డి. కిరణ్ కుమార్ వచ్చారు. ఈ సభలు తన అత్తయ్య జ్ఞాపకార్థంగా జరిపించామని రెవ. శ్రీనివాస్ చెప్పారు. మూడోరోజున తన అత్త ప్రభువునందు నిద్రించిన రోజైనందున జ్ఞాపకార్థంగా ఓ చర్చిని ప్రారంభిస్తున్నామని రెవ. బి. శ్రీనివాస్ తెలిపారు.

## సియంజెఎసి బీచ్ క్రిస్మస్



డా.పి.జె. స్టీవెన్‌పాల్



బిషప్ ఎం.ఎ.పాల్




డా.పి.యేసుపాదం



డా.ఎన్. జయకుమార్ రావు

క్రిస్టియన్ మైనారిటి జాయింట్ ఏక్టివ్ కమిటి (సియంజెఎసి) తరఫున 12-12-12న డా.పి.జె. స్టీవెన్‌పాల్ ముఖ్య ప్రసంగీకులుగా క్రిస్మస్ వేడుకను జరిపారు. రెవ. అనిల్‌పాల్ (బిషప్ ఎం.ఎ.పాల్ కుమారుడు) బ్రదర్ సునీల్ (డా.పి. యేసుపాదం కుమారుడు), బ్రదర్ సుధీర్ కుమార్ (డా. సరోజిని దేవదాస్‌ల కుమారుడు) సియంజెఎసి కి ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్లుగా ఉన్నారు. వీరు, స్థానికంగా మరికొందరు కమిటీగా ఏర్పడి ఈ వేడుకను విశాఖ ఆర్కేబీచ్‌లో జరిపారు. ప్రముఖ రాజకీయనాయకులు ఆహ్వానించబడ్డారు. వారిని కమిటీవారు సన్మానించారు. గ్రీటింగ్స్ చెప్పినవారిలో బిషప్ ఎం.ఎ.పాల్, డా.పి.యేసుపాదం, డా.ఎన్. జయకుమార్ రావులు ఉన్నారు. పాల్గొన్న రాజకీయ నాయకులు కూడా తమ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయంగా జరిగిన విషయాలు, చర్చలు సమయాభావాన్ని బట్టి ఇప్పుడు ఇవ్వలేకపోతున్నాం. జనవరి పేపర్లో ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం.



## ఆస్తులు నేడు క్రీస్తువే? మరి రేపో?!

విశ్వాసుల సొమ్ములు... నేడు దేవుని పేరిట కట్టబడే కట్టడాలు.. సంఘాలు! రేపు ఆయా సేవకుల పిల్లలు, వారి పిల్లలకవి అమ్ముకొనే ఆస్తులు! అలా అమ్ముకున్నోళ్లు అన్నీ జిల్లాల్లోను ఉన్నారు. విశ్వాసులూ... మీ సొమ్ములు సద్వినియోగమయ్యేట్లు చూచుకొనుట మీ బాధ్యతే సుమా! లెక్క అడిగే దేవున్నే మనం కలిగున్నామన్నది మరవొద్దు. మీ లెక్క మీరే 'ఇక్కడే' (నరలోకంలో) అప్పగించాలి. ప్రతిఫలం 'అక్కడ' (పరలోకంలో) దొరుకుతుంది. అందుకు మీరు బ్రతికున్నప్పుడే సరిచూచుకోవాలి. లోటుపాట్లుంటే వాక్యానుసారంగా సరిచేసుకోవాలి – *బ్రదర్ వైకెయార్*

## మానసిక కుంగుబాటుకు మాటలతో చికిత్స

మానసిక కుంగుబాటుతో బాధపడుతున్న వారికి 'ప్రవర్తన సంబంధ చికిత్స' (కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపి–సిపిటీ) ద్వారా ఉపశమనం కలిగించవచ్చని ఒక అధ్యయనం వెల్లడిస్తోంది. ముఖ్యంగా ఔషధాలకు స్పందించని స్థాయిలో ఉన్నవారికి ఈ చికిత్స ఉపయోగకరంగా ఉంటుందని తెలుస్తోంది. అయితే, సీబీటీతోపాటు ఔషధాలను కూడా తీసుకోవాలని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత వైద్యశాస్త్ర పత్రిక లాన్‌సెట్‌లో ప్రచురితమయ్యాయి.

*లోకోక్తులు :* ❖ మనమీద మనకు నమ్మకం లేకుంటే, మనం కనే కలలు కూడా ఎప్పటికీ నిజంకావు. మన మీద మనకు నమ్మకం ఉంటే, అసలు కలలతో పనే లేదు కూడా.

❖ ఏ పని విషయంలోనూ నావల్ల కాదు అనొద్దు. ఎందుకంటే ప్రయత్నించక పోతే ఏదీ ఎప్పటికీ కాదు.. నీ దరికి రాదు.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | క్రిస్మస్ పండుగ ఎవరిది?

చాలామందికి ఈ పండుగ గురించి పూర్తిగా తెలియదు. ఇది క్రైస్తవుల పండుగ అనుకుంటారు. క్రిస్మస్ అంటే క్రీస్తు జయంతి అని అర్థం. క్రీస్తు పుట్టింది క్రైస్తవులకోసం కాదు. పాపులైన మానవులందరి కోసం. పాప పంకిలంలో కూరుకుపోయిన మానవజాతిని రక్షించడానికి దేవుడు మానవ అవతారంలో క్రీస్తుగా జన్మించాడు. గనుక ఇది మానవులందరి పండుగ.

క్రీస్తు జన్మించాడు అనడానికి రుజువులు అవసరంలేదు. గోడమీద క్యాలండరు చెబుతుంది. క్రీస్తు పుట్టి 2012 సంవత్సరాలు అయిందని. ఇది చరిత్ర సత్యం. యేసుక్రీస్తు పుట్టి 33 సంవత్సరాలు జీవించి సిలువమీద మేకులతో వ్రేలాడదీయబడి, మరణించి మూడవ దినమున మళ్లీ లేచి 40 దినముల తర్వాత ఆకాశంలోకి ఆరోహణమయ్యాడు, అని ప్రపంచ చరిత్ర తెలియజేస్తుంది. ఆయన మహాదైవం, మహామనిషి, మహా ఆత్మ, దీనిని మరొక పరిభాషలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అని వ్యవహరిస్తారు.

ఏ చరిత్ర సత్యాన్నయినా పరిశోధిస్తేగాని నిజానిజాలు తెలియవు. మా దగ్గర ఈ విషయాలను తెలియజేసే పుస్తకం ఒకటుంది. దానిపేరు ప్రేమసందేశం. 564 పేజీల పుస్తకం. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

— ఇదీ అడ్రసు —
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*